VASAVI GROUP
You dream. We deliver.

TELANGANA KESARI TELUGU DAILY RNI No.APTEL/2009/29307

# తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GOLD | DIAMOND | PLATINUM | SILVER
General Bazar | Panjagutta | Kukatpally
Dilsukhnagar | Chanda Nagar | Suchitra Circle
www.manepally.com • online@manepally.com

మంగళవారం 21 - 01 - 2025 హైదరాబాద్ | సంపుటి: 17 సంచిక: 333 | పేజీలు : 12 | వెల : 4/-



రేషన్ కార్డుల పంపిణీ

## నిరంతర ప్రక్రియ

ట్రిబ్యునల్ తీర్పుపై హరీష్‌రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణ జలాల్లో 299 టీఎంసీలను తెలంగాణకు అంగీకరిస్తూ కేసీఆర్ - హరీష్ రావు సంతకాలు చేశారని గుర్తుచేశారు.

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.తాము అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. అప్పుడు బీఆర్ఎస్ మోసం చేసిందని.. ఇప్పుడు తాము ఇస్తుంటే అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. జాబితాలో పేర్లు రాని వాళ్లు ప్రజావాణి, గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దేనిపై విమర్శలు చేయాలో తెలియక ప్రజల్లో పలుచన అవుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 40 వేలకు మించి రేషన్

2లో

ఏపీ, తెలంగాణ

# పెట్టుబడుల రేస్







తెలంగాణ కేసరి - ప్రత్యేక ప్రతినిధి

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యూరక్ విమానాశ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణ మధ్య పెట్టుబడుల రేస్ మొదలైంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్‌ను టార్గెట్ చేసుకున్నారు. తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులు ఆకర్షించడానికి పోటీపడుతున్నారు. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్ రెడ్డి జ్యూరక్ చేరుకున్నారు.జ్యూరక్ విమానాశ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా

2లో


తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఒక వైపు విచారణ.. మరోవైపు రిపోర్ట్ తయారీపై కాళేశ్వరం కమిషన్ ప్రధానంగా దృష్టిపెట్టింది. ఇప్పటి వరకు జరిగిన విచారణపై ప్రాథమిక నివేదికను కమిషన్ సిద్ధం చేసింది. దాదాపు 208 పేజీలతో కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ నివేదికను సిద్ధం చేశారు. విచారణ పూర్తయిన తర్వాత ఫైనల్ రిపోర్ట్ ఇచ్చేందుకు కమిషన్ ప్రిపేర్ అవుతున్నారు. వచ్చే నెల వరకు అధికారులు, కాంట్రాక్టు సంస్థల విచారణ పూర్తి చేయాలని నిర్ణయించింది. అనంతరం మార్చ్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌ను కమిషన్ విచారణకు పిలవనుంది.ఇక ఫైనల్‌గా మార్చ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు పిలిచే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా కాళేశ్వరం ఇంజనీర్లు, అధికారులు కేసీఆర్ పేరు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని ఒప్పుకున్నారు. దీంతో కేసీఆర్‌ను కూడా ప్రశ్నించాలని కమిషన్ నిర్ణయం తీసుకుంది. మార్చ్ నెలాఖరి కల్లా ప్రభుత్వానికి నివేదిక అందించేలా కమిషన్ చైర్మన్ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారులు, డిజైనర్లను

2లో

కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్

# ఫోకస్!



అమెరికాలో గన్‌కల్చర్ పెరిగిపోతోంది

అమెరికాలో మరో తెలుగు యువకుడు

## దారుణ హత్య



అమెరికాలో గన్‌కల్చర్ పెరిగిపోతోంది. దుండగుల తూటాలకు ఎందరో అభాగ్యులు బలైపోతున్నారు. ఉన్నత విద్య కోసం, ఉజ్వల భవిష్యత్ కోసం స్వదేశాన్ని వీడి అమెరికాకు వెళ్తుంటారు ఎందరో. అక్కడే ఎంతో కష్టపడి చదువుకోవడమే కాకుండా.. ఉద్యోగాలు సంపాదించి స్థిరపడిపోతుంటారు. కానీ అమెరికాలో పెరిగిపోతున్న గన్‌కల్చర్‌కు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇండియా నుంచి వెళ్లిన ఎంతో మంది.. అక్కడి దుండగుల ఆకృత్యాలకు బలయ్యారు. తాజాగా ఉన్నత చదవుల కోసం వెళ్లిన ఓ యువకుడు.. తన కలలు నెరవేరకుండానే ఓ దుండగుడి చేతిలో హత్యకు గురయ్యాడు. ఇంతకీ ఎవరా యువకుడు.. అమెరికాలో ఏం జరిగింది.. ఇప్పుడు చూద్దాం.అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హైదరాబాద్‌కు చెందిన రవితేజగా గుర్తించారు. నగరంలోని చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీలో రవితేజ కుటుంబం నివాసం ఉంటోంది. 2022 మార్చిలో రవితేజ పై చదువుల కోసం అమెరికాకు

2లో





## ట్రంప్‌కు మోదీ శుభాభినందనలు..

2



ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక

## పరిణామం

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికాలో తల దాచుకున్న తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబి) మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, శ్రవణరావు ఇద్దరినీ రాష్ట్రానికి రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు 'నేరస్తుల అప్పగింత' అస్త్రంను ప్రయోగించనున్నారు. కరుడుగట్టిన నేరస్తులను అప్పగించే విషయంలో భారత్‌కు అమెరికాకు మధ్య ఒప్పందం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా

2లో



మాటలు కోటలు దాటితే..

## ఆచరణ గడప దాటదు

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కడం కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు

2లో

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
మంగళవారం 21 జనవరి 2025

# పెట్టుబడుల రేస్

మొదటి పేజీ తరువాయి

లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.అలాగే జ్యూరిక్‌లోని హోటల్ హిల్టన్‌లో "తెలుగు డయాస్పొరా మీట్"లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. యూరప్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు పారిశ్రామికవేత్తలు..పలు కంపెనీలలు పాల్గొన్నారు. దావోస్‌లో తనకు స్వాగతం పలికిన యూరప్‌లోని తెలుగు వారికి సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు జ్యూరిచ్ వెళ్లిన ఏపీ అత్యున్నత స్థాయి బృందంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

కార్డులు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సన్న బియ్యం పంపిణీ వల్ల రూ.11వేల కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతుందని అన్నారు. ట్రిబ్యునల్ తీర్పుపై హరీష్‌రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణ జలాల్లో 299 టీఎంసీలను తెలంగాణకు అంగీకరిస్తూ కేసీఆర్ – హరీష్ రావు సంతకాలు చేశారని గుర్తుచేశారు. పోతిరెడ్డి పాడు, రాయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కళ్లు మూసుకున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో కృష్ణా జలాల నీటి వాటాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## అమెరికాలో మరో తెలుగు యువకుడు దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి

వెళ్లాడు. మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు రవితేజ. ఈ క్రమంలో అమెరికాలోని వాషింగ్టన్ ఏస్‌లో గత రాత్రి ఒక్కసారిగా యువకుడిపై దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన రవితేజ ఘటనా స్థలంలోని ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందిన వెంటనే అక్కడి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆస్పత్రికి తరలించారు. రవితేజ మృతి సమాచారాన్ని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. రవితేజ మృతితో ఆర్కేపురంలో విషాదఛాయులు అలముకున్నాయి. ఉన్నత విద్యను పూర్తి చేసి.. ఉద్యోగం చేస్తూ తమకు అండగా ఉంటాడని భావించిన బిడ్డ ఇలా హత్యకు గురవడంతో రవితేజ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రవితేజ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ట్రంప్‌కు మోదీ శుభాభినందనలు..

## లేఖను అందజేయనున్న జైశంకర్

న్యూఢిల్లీ – తెలంగాణ కేసరి ప్రతినిధి

అగ్రదేశం అమెరికాకు రెండవసారి అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ మరికొద్ది గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. భారత్ తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దూతగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఈ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. ట్రంప్‌కు శుభాభినందలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన లేఖను స్వయంగా ఆయనకు జైశంకర్ అందజేయనున్నారు.గతంలో దేశాధినేతల ప్రమాణస్వీకారానికి తమ ప్రత్యేక దూతలను భారత్ పంపిన సందర్భాలు చాలానే ఉన్నాయి. 2023 మేలో నైజీరియా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. 2023 నవంబర్‌లో మాల్దీవుల అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి అప్పటి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు హాజరయ్యారు.గత ఏడాది జూలైలో ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, ఇండోనియా అధ్యక్షుడు ప్రమాణస్వీకారానికి, 2024 అక్టోబర్‌లో మెక్సికో అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గెరిట హాజరయ్యారు. 2022 జూన్‌లో ఫిలిప్పీన్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్ కుమార్ రంజన్ సింగ్ వెళ్లారు.

# మాటలు కోటలు దాటితే.. ఆచరణ గడప దాటదు

మొదటి పేజీ తరువాయి

చేశారు. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రుల మాటలు కోటలు దాటితే.. ఆచరణ గడప దాటదంటూ ఎద్దేవా చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందంటూ మండిపడ్డారు.పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితిని కల్పించిందన్నారు. సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని మండిపడ్డారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ –2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగు నీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారన్నారు. ప్రచారం చేసుకున్నారు గానీ రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు." మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగు నీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందన్నారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి పంట పొలాలకు నీళ్లు అందించాలని.. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలని హరీష్ రావు ట్వీట్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

సీఐడీ అధికారులు కేంద్రానికి నివేదికను పంపారు. విదేశీ వ్యవహారాల శాఖ నుండి అమెరికా ప్రభుత్వానికి నివేదిక వెళ్ళనుంది. ప్రభాకర్ రావు, శ్రవణరావులను తిరిగి దేశానికి రప్పించడానికి పోలీసులు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు అమెరికాలో గ్రీన్ కార్డ్ పొందారు. మరోవైపు శ్రవణరావు వీసా గడువు ముగిసిన అమెరికాలో అక్రమ వలసదారుగా ఉంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పోలీసులు రెడ్ కార్నర్ నోటీసుకు కసరత్తు చేశారు. కాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ అవగా.. రాజకీయ నాయకులు కూడా అరెస్ట్ అవుతారంటూ కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తూ వస్తున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీ కేంద్రంగా ఫోన్ అక్రమ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో 2023 మార్చి 10న కేసు నమోదైంది. ఆ మరుసటిరోజే డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావును అరెస్ట్ చేశారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అప్పటికే అమెరికా వెళ్లిపోయారు. ప్రభాకర్‌రావు మార్చి 11నే అమెరికాకు వెళ్లారు. అక్కడ అరోరాలో ఉంటున్నారు. శ్రవణ్‌రావు మార్చి 20న అమెరికా వెళ్లారు. ఫ్లోరిడా రాష్ట్రం మియామిలో ఉంటున్నారు. ఈ కేసులో సీఐడీ అధికారులు ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుల కుటుంబసభ్యులను విచారించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులు న్యాయస్థానంలో వేర్వేరుగా మెమోలు దాఖలు చేశారు. ప్రభాకర్‌రావు గతేడాది జూన్‌లోనే వస్తానని పేర్కొన్నారు. తనకు ఆరోగ్యం బాగోలేదని, వైద్యచికిత్స నిమిత్తం అమెరికాలో ఉన్నట్లు వివరించారు.మరోవైపు ఆసుపత్రిలో ఉన్న తన సోదరి కోలుకున్నాక వస్తానని శ్రవణ్‌రావు తన మెమోలో పేర్కొన్నారు. అయితే ఇద్దరూ ఇప్పటి వరకు తిరిగి రాలేదు. వారిద్దరి వీసా గడువు ముగిసిపోయింది. పునరుద్ధరణ కోసం తెలంగాణ రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి దరఖాస్తు చేయలేదని పోలీసులు గుర్తించారు. ప్రభాకర్‌రావు అమెరికాలోనే గ్రీన్‌కార్డు పొందినట్లు తర్వాత వెల్లడైంది. పోలీసులు మాత్రం తమకు అధికారిక సమాచారం రాలేదని చెబుతున్నారు. శ్రవణ్‌రావు వీసా గడువు ముగిసినా అమెరికాలో అక్రమ వలసదారుగా ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఆ ఇద్దరినీ హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా 'నేరస్తుల అప్పగింత' అస్త్రంను ప్రయోగించడం చర్చనీయాంశంగా మారింది.

# హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి.. లేకుంటే నో ఎంట్రీ

తెలంగాణ కేసరి ప్రతినిధి– హైదరాబాద్

కార్యాలయానికి వాహనాలపై వచ్చే ఉద్యోగులు తప్పకుండా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకుని రావాలనే నిబంధన పెట్టారు. సాధారణంగా భద్రతా నియమాల ప్రకారం ప్రజలు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే రోడ్డు ఎక్కాల్సి ఉంటుంది. లేదంటే భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రజలను జాగృతం చేసే క్రమంలో అధికారులు తీసుకోవలసిన..హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి లేకుంటే నో ఎంట్రీ. ఇటు వైపు వెళ్ళాలా అయితే శిరస్త్రాణం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి చెప్పబడినవి. ఇవి పాటిస్తేనే లోపలికి ప్రవేశం లేదంటే అక్కడి నుండి అటే తిరుగు ప్రయాణమే. ఇదంతా రహదారిపై పోలీసుల ఆంక్షలు అనుకుంటున్నారా..? కాదు.. ఓ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాలంటే.. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి లేదంటే ఎంట్రీ నిషిద్ధం.

సహజ మరణాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే చాలామంది చనిపోతున్నారు. ముఖ్యంగా మానవ తప్పిదాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రోడ్డు భద్రతపై ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఇపుడు దేశ వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో వాహనదారులు తప్పనిసరిగా ప్రయాణ భద్రత నిబంధనలు పాటించడం తప్పనిసరి చేసింది.ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తన కార్యాలయ ఉద్యోగులకు హెల్మెట్, సీట్ బెల్ట్ నిబంధన తప్పనిసరి చేశారు. కార్యాలయానికి వాహనాలపై వచ్చే ఉద్యోగులు తప్పకుండా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకుని రావాలనే నిబంధన పెట్టారు. సాధారణంగా భద్రతా నియమాల ప్రకారం ప్రజలు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే రోడ్డు ఎక్కాల్సి ఉంటుంది. లేదంటే భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రజలను జాగృతం చేసే క్రమంలో అధికారులు తీసుకోవలసిన చర్యలపై సూర్యాపేట కలెక్టరేట్ లో కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. రోడ్డు భద్రతా నిబంధనలను సామాన్య ప్రజలతోపాటు అధికారులు కూడా పాటించేలా కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు హెల్మెట్, సీట్ బెల్ట్ నిబంధన తప్పనిసరి చేశారు. కార్యాలయ ఉద్యోగులందరు విధిగా సూచించిన మేరకు రావాల్సి ఉంటుందని లేదంటే అనుమతి నిరాకరిస్తామని ఆదేశాలు జారీ చేశారు.

# కేసీఆర్‌పై కాళేశ్వరం కమిషన్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

విచారించి స్టేట్‌మెంట్లను రికార్డు చేసిన కమిషన్.. ఇక ఆనాటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై దృష్టిసారించింది. అందులో ప్రధానంగా కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్, ఆనాడు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో హాజరైన ఇంజనీర్లు, అధికారుల్లో ఎక్కుగా.. కేసీఆర్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను విచారించాలనే నిర్ణయానికి కమిషన్ వచ్చిందిగా.. సంక్రాంతి పండుగ సందర్భంగా విచారణకు కాస్త బ్రేక్ ఇచ్చిన కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ చంద్ర ఘోష్ తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ఇక మరింత వేగంగా కమిషన్ విచారణ సాగనుంది. రేపటి (మంగళవారం) నుంచి తిరిగి కమిషన్ విచారణ ప్రారంభంకానుంది. పలువురు ఫైనాన్స్ ఉద్యోగులకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ క్రమంలో రేపటి నుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ సంస్థలను కమిషన్ వరుసగా విచారించనుంది. ఈ దఫా విచారణలో వి.ప్రకాష్‌ను బహిరంగ పలువురు ఫైనాన్స్ ఉద్యోగులకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు పంపింది. ఈ క్రమంలో రేపటి నుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్స్ విభాగం ఉద్యోగులు, కాంట్రాక్ట్ సంస్థలను కమిషన్ వరుసగా విచారించనుంది. ఈ దఫా విచారణలో వి.ప్రకాష్‌ను బహిరంగవిచారణకు కాళేశ్వరం కమిషన్ పిలువనుంది. మాజీ ఈఎన్‌సీని మరొక్కసారి బహిరంగ విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ సెషన్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను కమిషన్ ముగించనుంది. ఇప్పటివరకు ఫైనాన్స్ అండ్ పాలసీ, టెక్నికల్ అంశాలపై విచారణను పూర్తి చేసింది కమిషన్. నిబంధనలు పాటించకుండా నిధులు విడుదల చేసినట్లు గుర్తించింది. నిబంధనలు పాటించని అధికారులపై సెక్షన్ 70 ప్రకారం చర్యలు తీసుకావాలని సూచించింది. పనులు పూర్తి కాకుండానే బిల్లులు విడుదల చేసినట్లు కాళేశ్వరం కమిషన్ గుర్తించింది.

# డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి

## అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఫరూక్





తెలంగాణ కేసరి పాల్వంచ జనవరి 20

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం డ్రైవర్లకు సీట్ బెల్ట్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఫరూక్ మాట్లాడుతూ డ్రైవర్లు విధి నిర్వహణలో భాగంగా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సీటు బెల్టు లేనిదే వాహనం ముందుకు కదలడానికి వీలులేదని సీటు బెల్టు ధరించకపోవడం వల్ల డ్రైవర్లు విధి నిర్వహణలో మరణిస్తున్నారని అన్నారు. డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించకపోతే ఎయిర్ బెలూన్ తెరుచుకోదని దానివల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. తప్పనిసరిగా ప్రతి డ్రైవర్ విధిగా సీట్ బెల్ట్ ధరించే వాహనం నడపాలన్నారు. డ్రైవర్లకు అవగాహన మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతి వాహనానికి సీట్ బెల్ట్ తో కూడిన స్టిక్కర్లను వాహనాలకు అతికించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఎండీ ఫరూక్, కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఒలపు నారాయణ నియామకం

తెలంగాణ కేసరి తొగుట జనవరి 20



తొగుట. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి మరియు ఆక్కం స్వామి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతున కమిటీ అధ్యక్షులుగా నియమించారు నియామక పత్రాన్ని మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ ఒలపు నారాయణ కి అందజేశారు.. ఓలపు నారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజలోకి తీసికెళ్ళి పార్టీ బోలోపోతానికి కృషి చేస్తానని తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజ్జనబోయినా రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్డే కిష్టయ్య, పంది రాజు,మహ్మద్ షఫీ,స్వామి చరణ్ ,బాలకృష్ణ నాయకులు మిద్దె లక్ష్మణ్,నర్సింలు, కాలేపు శేఖర్,తిపరమైన స్వామి,పిట్ల స్వామి,కార్యకర్తలు తదితరాలు పాల్గొన్నారు.....

# అత్యంత ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.!....

### "ఆచార్యదేవోభవ"

### బి42 సంవత్సరముల తర్వాత కలుసుకున్న అపూర్వ విద్యార్థులు

హుజురాబాద్ తెలంగాణ కేసరి జనవరి 20




హుజరాబాద్ లో చదువుకొని నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, మరియు అధ్యాపకులు, ఒకే వేదిక మీద కలుసుకోవడం తమ "పూర్వజన్మ సుకృతమని"విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల తమ అనుభవాలను, గత స్మృతులను నెమరు వేసుకుని ఆత్మీయ సభ ద్వారా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు స్థానిక హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980బి82 సంవత్సరంలో ఇంటర్ చదివిన విద్యార్థిని విద్యార్థులు తమ గురువులతో కలిసి నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... సరిగ్గా 43 సంవత్సరాల క్రితం హుజరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న తాము క్రమశిక్షణకు మారుపేరుగా నిబద్ధతతో కష్టపడి గురువులు చెప్పిన వాటిని పాటించి ప్రస్తుతం జూనియర్ కళాశాలలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన బ్యాచిగా మా బ్యాచ్ ఉండడం గర్వకారణం అని అన్నారు. తల్లిదండ్రుల, గురువుల కలలను నిజం చేస్తూ తాము ఉన్నత చదువులు చదివామని అలాగే ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయిలో నిలిచామని అది గురువులకు మరియు తల్లిదండ్రులకు గర్వకారణంగా మేము భావిస్తున్నామని అన్నారు. మాలో ఒకరు ఏసీపీగా, వైద్యులుగా, ఒకరు రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తగా, ఉపాధ్యాయులుగా, వ్యవసాయదారులుగా , ఇతర ఉద్యోగాలు చేస్తూ మంచి పౌరులుగా ఉన్నామని, మా పిల్లలను సైతం ఉన్నత మార్గాన ప్రయాణించే విధంగా చేయడం తమ ఉపాధ్యాయుల గొప్పతనం అని అన్నారు. ఈ సందర్భంగా తమ వ్యక్తిగత జీవిత పయ ణాల గురించి పలువురు వివరించి, వారికి వివిధ సందర్భాల్లో సాయం చేసిన వ్యక్తులను గుర్తు చేసుకున్నారు. 43 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకొని అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమానికి పూనుకున్న వారి కృషి గొప్పదని అభినందించారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్ వీరయ్య మాట్లాడుతూ... అప్పటికి ఇప్పటికి తమ వద్ద చదువుకున్న పిల్లలు గొప్పవారుగా మారాలన్నదే మా లక్ష్యంగా ఉండేది అని అన్నారు. అధ్యాపకులు మురళీధర్ రావు మాట్లాడుతూ... కాలేజీ పిల్లలైనా క్రమశిక్షణతో ఉండి చదువుకున్నారని అందువల్లనే ఈ బ్యాచ్ లో ఎక్కువ మంది ఉద్యోగాలు పొందారని అన్నారు. అప్పటి కాలేజీ సంగతులు ఉపాధ్యాయులతో తాము మెదిలిన సంఘటనలు ప్రస్తావించిన తీరులు గుర్తు చేసుకున్నారు. తమకు బోధించిన అధ్యాపకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్పటి అధ్యాపకులు సీ. వీరయ్య, మల్లారెడ్డి, మురళీధర్ రావు, ఆత్మారాం, పాపయ్య, జవహర్, అనుమాండ్ల ప్రసాద్ రెడ్డి, గోలి శ్రీనివాస్, చంద్రగిరి మల్లేశం, సంజీవరెడ్డి, బె దరకోట జనార్ధన్, ఆకినపల్లి శ్రీనివాస్, డాక్టర్ పోలు శ్రీనివాస్, కొత్త నాగిరెడ్డి, విడపు రాజు, సాయన్న, లింగమూర్తి, డేవిడ్ రాజు, రవీందర్, పరంకుశం కరుణశ్రీ, కోల్ల సరోజినీ దేవి, కైరున్నిసా బేగం, రేఖ, భారతి, రేవతి, చందా సుకన్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మన కాలపు హరిశ్చంద్రుడు

1987 ఫిబ్రవరి మాసం. పొద్దు గూకే వేళ అప్పుడే చలి ముసురుకుంటా వుంది. తెనాలి సత్యనారాయణ టాకీస్ రోడ్‌లో వుండే బాబు రికార్డింగ్ షాపు వచ్చిపోయే కస్టమర్లతో సందడిగా వుంది. పూటుగా మందు తాగిన ఇద్దరు ఆగంతకులు రికార్డింగ్ షాపు యజమాని ఉమామహేశ్వరరావు గారి ఎదురుగా నిల్చున్నారు. వారిలో సన్నగా బక్క పల్చగా వున్న వ్యక్తి 'ఏమండీ, మీ దగ్గర ఏమేమి క్యాసెట్లు దొరుకుతాయి?' అని అడిగాడు. వాళ్ల వాలకం చూసిన యజమాని 'అసలు నీకేం కావాలో ముందు చెప్పవ-య్యా?' అన్నారు నిరాసక్తంగా. 'హరిశ్చంద్ర పద్యాలు డి.వి., బండారువి కాక, ఇంకెవరివైనా దొరుకుతాయా?' అడిగాడా వ్యక్తి. తలవంచుకొని ఏదో పని చేసుకుంటున్న ఉమా గారు, 'ఆ వున్నాయయ్యా! కెవి రెడ్డి, అరిగెల జేమ్సు, ఈ నడుమ కొత్తగా పాడుతున్న బండారు గారి కుమారుడు రవి కుమార్‌వి ఇవ్వమంటారా,' అన్నాడు కొంచెం ఆసక్తిగా. మళ్ళీ తనే 'ఈమధ్య చక్కగా పాడుతు న్నాడని పేరొచ్చిన చీమకుర్తి నాగేశ్వరరావు క్యాసెట్ చేయాల నుకున్నాము. ఆయన మాకు దొరకలేదయ్యా' అన్నారు కించిత్ బాధ పడుతూ. ఆయన మాటలు వింటున్న ఆగంతకుడు కిలకిలా నవ్వుతూ, 'సార్! నేనేనండీ ఆ చీమకుర్తిని' అన్నాడు. ఆ షాపు యజమాని సంతోషానికి అవధులు లేకపోయాయి. తెనాలి లోనే వుంటూన్న హార్మోనిస్ట్ అంకయ్య గారిని అప్పటి కప్పుడే పిలిపించి, హరిశ్చంద్ర పాత్ర వారణాసి, కాటిసీను పద్యాలు ఏకపాత్రగా, ఏకధాటిగా చీమకుర్తి చేత పాడించి రికార్డు చేశారు ఉమామహేశ్వరరావు గారు. ఆ రోజు అర్ధరాత్రి వరకూ వారణాసి, కాటి సీను లోని జాషువా పద్యాలు కొత్త రాగాలతో అద్భుతంగా పాడాడు చీమకుర్తి. 'ఇదంతా నిన్న మొన్ననే జరిగినట్లుందండీ.

మళ్లీ పుడతాడా అటువంటి మహా నట గాయక చక్రవర్తి!' కళ్ళు చెమర్చుతుండగా ఈ అపురూప జ్ఞాపకాన్ని నెమరు వేసుకున్నారు బాబు రికార్డింగ్ యజమాని ఉమామహేశ్వరరావు గారు. చీమకుర్తి తన జీవితంలో మొదటి సారి ఇచ్చిన రికార్డింగ్ అది. తన స్వంత బాణీలో పద్యాలు పాడి 'ఎవరీ చీమకుర్తి' అని అందరూ ఉలికిపడే విధంగా తెలుగు పద్య నాటక ప్రపంచాన్ని సంభ్రమానికి గురి చేసిన వాడు. ఇప్పుడా క్యాసెట్‌ని ఎవరెవరో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మిలియన్స్ వ్యూస్‌గా వైరలయ్యి డబ్బులు సంపాయించి పెడుతోంది వాళ్ళకు. కానీ అంత ప్రయాసపడి ఆ క్యాసెట్‌ను రికార్డింగ్ చేసినవారికి గానీ, తన మధుర గాత్రంతో శ్రోతలను ఉర్రూతలూగించిన చీమకుర్తి సంబంధీకులకు గానీ ఏ ప్రయోజనం లేకపోయింది. 'వెంట వచ్చునది అదే యశస్సు, సత్యము' అని ఆయనే పాడినట్లు, కీర్తి మాత్రమే మిగిలుంది. అది 2002వ సంవత్సరం. ఏప్రిల్ నెల ఎండలు మండిపోతున్నాయి. కడప పాత బస్టాండ్‌లో పోస్టర్లు వేశారు%-% పెద్ద చెప్పులిలో ఎల్లమ్మ తిరునాళ్ల సందర్భంగా హరిశ్చంద్ర నాటకం వేస్తున్నారని, 'వారణాసి' హరిశ్చంద్రుడుగా చీమకుర్తి నాగేశ్వరరావు వస్తున్నాడని. ఆ కరువు సీమలో చుట్టుపక్కల వందల గ్రామాల నుంచీ వేలమంది ప్రజలు చెప్పులి ఎల్లమ్మ తల్లి తిరునాళ్లకు హాజరవుతారు. ఎంతో భక్తితో ఎల్లమ్మ తల్లిని సేవించుకుని, ఆ రాత్రి ప్రదర్శించే నాటకాన్ని చూసి, తెల్లవారి గ్రామాలకు తరలిపోతారు. ఆరోజు 'సత్యహరిశ్చంద్ర నాటకం'లో ఆంధ్ర దేశంలో పేరు గాంచిన ఉద్దండులైన నటీనటులు%-% గుమ్మడి విమల కుమారి, బద్వేలు శ్రీహరిరావు, విజయరాజు, వై. గోపాలరావు, రామచంద్ర నాయుడు మొదలైన ఎందరో పెద్దలు ఉన్నారు. నేను కడపలో నా పనులు ముగించుకుని రాత్రి సమయానికి చెప్పలమ్మ తిరునాళ్లు జరిగే చోటుకు చేరుకున్నాను. అక్కడ మేకప్ రూంలో చూస్తే చీమకుర్తి కనిపించలేదు. విచారిస్తే, 'ఎక్కడో తాగి పడిపోయి వుంటాడు, చూడు పో' అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు అక్కడున్న వాళ్ళు. అప్పటికి నాటకం మొదలై 'వేట సీను' హరిశ్చంద్రుడుగా గుమ్మడి విమల కుమారి అద్భుతంగా పాడి దిగినారు. 'అడవి సీను' హరిశ్చంద్ర పాత్రధారి బద్వేలు శ్రీహరి రావు వేదిక ఎక్కినారు. కానీ 'వారణాసి' హరిశ్చంద్రుడి జాడే లేదు. తరువాత వారణాసి సీను కాబట్టి ఇప్పుడాయన మేకప్పు వేసుకుంటూ వుండాలి. సరే ఎక్కడైనా పడుకుండిపోయాడే మోనని, ఆయన్ని వెతుకుతూ వేదిక చుట్టూ తిరు గుతూ వున్నా. అక్కడ ఒక చోట 'అబ్బ చీమలు! దానికి తోడు ఉబ్బగా ఉంది. అట్లా విసురు వెంకమ్మా!' అంటున్న గొంతు వినపడింది. అక్కడ, పుట్ట పక్కనే నేలపై తువ్వాలు పరుచు కుని, చీమకుర్తి పడుకుని వున్నాడు. 'అన్నా! ఇక్కడున్నావా? అడవి సీను అయిపోవచ్చింది!' అన్నాను. 'అయ్యా వచ్చావా? ఆ కాంట్రాక్టర్ రెడ్డి కనపడలేదా? కనీసం అన్నం కూడా పెట్టించలేదయ్యా!' అన్నాడు ఎంతో బాధగా. ఆయనని వెంటపెట్టుకొని పోయి అన్నదానం దగ్గర భోజనం పెట్టించి, మేకప్ రూమ్ దగ్గరకి వచ్చాము. అడవి సీను అయి పోయింది. హడావిడిగా మేకప్ ముగించుకుని వేదిక ఎక్కినాడు చీమకుర్తి. ప్రక్కన చంద్రమతీ లోహితాస్య నక్షత్రక సమేతంగా వారణాసి ఘట్టంలోకి ప్రవేశించినాడు. 'దేవీ కష్టము లెట్లుండిననూ, పుణ్యక్షేత్రమైన వారణాసిని దర్శించితిమి చూడూ, ఈ వారణాసీ,' అని డైలాగు చెప్పి, 'భక్తయోగపదన్యాసి వారణాసి' అని పాడగానే జనం వన్స్‌మోర్ వన్స్‌మోర్‌లు కొడుతూ చప్పట్లూ కేకలతో ఆ ప్రాంతం హోరెత్తిపోయింది! తిరిగి అదే పద్యాన్ని భాగేశ్వరీ రాగంలో సమ్మోహనంగా పాడాడు చీమకుర్తి. పద్యాల ప్రభంజనం మొదలయ్యింది! 'అంతటి రాజచంద్రునకు ఆత్మజవై-కకుబంత కాంత విశ్రాంత యశోవిశాలుని త్రిశంకు నృపాలుని యిల్లు జొచ్చి' అని చీమకుర్తి ముఖారి రాగం హెచ్చు స్థాయిల్లో పాడుతుంటే వింటున్న జనం ఏడుస్తున్నారు. ఆ ప్రాంతమంతా నిశ్శబ్దమైపోయింది. తనని బానిసగా విక్రయించినప్పుడు చంద్రమతి పతీ వియోగ దుఃఖంతో హరిశ్చంద్రుని పాదాలపై పడి మొరపెట్టుకునేవేళ, రారాజు బిడ్డయైన దేవికి ఇంతటి కష్టం తెచ్చిపెట్టినందుకు ఒకింత చింతిస్తూ, 'ఛీ ఛీ కఠినాత్మా హరిశ్చంద్రా! నీవు నిక్కముగా కిరాతులకు జన్మించవలసిన వాడవు గదా!' అని డైలాగు చెప్పి పద్యం చదివేవేళ, 'పట్టపుందేవినమ్మితే బానిస గనూ' అంటూ కళ్ళ వెంబడి పెల్లుబికిన కన్నీటి బిందువులామె శిరస్సుపై జారిపడటం ప్రేక్షక హృదయాలను కలచివేసిన దృశ్యం. కమలాపురం ప్రాంతానికి చీమకుర్తిని తొలిసారి బుక్ చేసినారు. ఎట్లా పాడి రక్తి కట్టిస్తాడో మరి ఈ నాటకాన్ని అనుకున్నాను. కానీ ఆ రోజు చీమకుర్తి ఒక్క చుక్క కూడా మందు ముట్టలేదంటే ఎవరూ నమ్మలేని నిజం. కొత్త ప్రాంత మని భయమో బిడియమో తెలియదు గానీ ఆ నాటకంలో చిరస్మరణీయంగా పాడినాడు. ఈలలతో కేకలతో ఆ పేదజనం డబ్బుల దండలతో చీమకుర్తిని ముంచేశారు. వేదిక ఎక్కక ముందు ఆయన అనామకుడే. పాడి దిగిన తర్వాత ఆయన చుట్టూ వున్న జన సమూహాన్ని దాటుకుని ఆయన్ని చేరుకో వడానికి చాలా సమయం పట్టింది. పగలంతా పని చేసి అలసిపోయిన శ్రమ జీవులకు తన గాన మాధుర్యంతో 30 ఏళ్ళ పాటు సేద తీర్చిన మహాకళాకారుడు చీమకుర్తి. ఆంధ్ర రాష్ట్రమే గాక ఇతర రాష్ట్రాలలో దాదాపు 3000 ప్రదర్శనలు ఇచ్చి రంగస్థలాన హరిశ్చంద్ర పాత్రకు జీవం పోసి తెలుగు గుండెలపై చెరగని ముద్ర వేసిన కళాకారుడు. తన ముందు తరం 'హరిశ్చంద్ర' పాత్రధారులైన బండారు రామారావు, డి.వి. సుబ్బారావు గార్లను అనుకరిస్తూనే అరుదైన స్వంత బాణీని ఏర్పరచుకున్నాడు. ఆ నడుమ కీ.శే. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన 'పాడుతా తీయగా' ప్రోగ్రామ్‌లో ఔత్సాహిక గాయకుల చేత చీమకుర్తి పద్యాలు పాడించి 'ఇటువంటి సంగీతకారుణ్ణి నా జీవితంలో వినలేదు కనలేదు' అని వేనోళ్ళ పొగిడారు. ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న చీమకుర్తి గురించి ప్రస్తావిస్తూ, 'కళ తప్ప ఇంకేమీ తెలియని వాడు. భారతరత్నకు అర్హుడు' అని ప్రశంసించినారు. తెలుగు నాట రోజుకో పద్యమైనా వినకుంటే పూట గడవని మాస్ ఫాన్స్ వున్నారు చీమకుర్తికి.

2006లో చీమకుర్తి చివరి నాటకం నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగింది. బొత్తిగా చిక్కిపోయినాడు. ఎముకల గూడుకు వేషం వేసినట్లుగా వుంది ఆయన రూపం. 'భక్తయోగ పదన్యాసి' పద్యమే పాడలేకున్నాడు. వేదిక ముందు అశేష జనవాహిని టిక్కెట్టు కొని మరీ వచ్చి వున్నారు. ఆ పద్యం కాకపోతే ఇంకో పద్యమైనా పాడతాడు అనుకుంటూ పడిగాపులు పడ్డారే గానీ, చీమకుర్తిని పల్లెత్తు మాట అనలేకపోయారు. 'అయ్యా! నా ఆరోగ్యం బాగులేదు. డి.వి., బండారు%-% మేమంతా తాగి తాగి ఇట్టయినాము. మాలాగా ఎవరూ కాకూడదు' అంటూ మధ్య మధ్యలో జనానికి హితవు చెపుతున్నాడు. గాత్రం సహక రించక మధ్యలోనే స్టేజీ దిగిపోయాడు. దిగేముందు కన్నీటి పర్యంతమవుతూ చేతులు జోడించి నమస్కరిస్తూనే వున్నాడు. ఇది జరిగిన కొద్ది రోజులకే దేహయాత్ర చాలించాడు. ఈమధ్య ఒకసారి చీమకుర్తికి పోయి రావాలనుకున్నాను. నాగేశ్వరరావు సగభాగం వెంకమ్మ గారు అక్కడే వున్నారు. అప్పుడే ఆయన వెళ్ళిపోయి 18ఏళ్లయ్యింది. ఆమె ఎలా ఉందో, ఆ కుటుంబం ఎలా వుందో చూసి రావాలనిపించింది. చీమకుర్తికి చేరుకునేసరికి మధ్యాహ్నం అయ్యింది. ఎన్నోసార్లు అగ్రహారం వచ్చినాను గానీ, ఇప్పుడు ఇల్లు కనుక్కోలేకపోయినాను. ఆ వీధి మొత్తం మారిపోయింది. ఎవరో ఇల్లు చూపించారు. కనీసం విద్యుత్ సరఫరా లేని ఆ చీకటి ఇంట్లోకి అడుగుపెట్టగానే కుక్కి మంచంలో లేవలేని స్థితిలో వున్న వెంకమ్మ నన్ను చూసి లేవబోయారు. ఆ స్థితిలో ఆమెను చూడగానే నా కళ్ళ వెంట కన్నీళ్లు కారాయి. ఒక్కగానొక్క కుమారుడు కూలిపని చేస్తూ వండి పెడుతున్నాడు. వెంకమ్మ గారు కాలు చెయ్యి ఆడి, తిరిగే రోజుల్లో పూట గడవక కూలి పనులకు వెళ్లేవారట. చీమకుర్తి నడిబొడ్డున అభిమానులు నాగేశ్వరరావు గారి విగ్రహం నిలిపిన చోట గంపలో జామకాయలు, వేరుశెనక్కాయలు పెట్టి అమ్ముకునే వారట. ఇప్పుడు అదీ లేదు. 'హృదయమున దుఃఖమింతేనియున్ పదిల పడదూ %-% మరతునన్నా సతీసుతుల్ మరుపురారు' అని పరితపిస్తూ కాటిసీన్లో భార్యాబిడ్డల్ని తలచుకొని దుఃఖించిన చీమకుర్తి నేడు వారి దీనస్థితిని చూడలేక ముదురు తమస్సులో మునిగిపోయినాడు. చీమకుర్తి కొండల్లో గుంకినాడు.

-ఎడిటర్

# డబ్బులు ఇస్తేనే పనులు చేస్తావా.. సస్పెండ్ చేయిస్తా

## - సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలి..

## - తహసిల్దార్, డిటిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..





తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 20:

తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు డబ్బులు ఇస్తేనే పనులు చేస్తావా తీరు మారకుంటే సస్పెండ్ చేయిస్తానని ఆర్మూర్ తహసిల్దార్ గజానన్ పై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆర్మూర్ మండలం మంథనిలో కొత్తగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరడానికి మంథని, రాంపూర్, మిర్ధాపల్లి గ్రామాల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఇటీవల బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంథని గ్రామ విడిసి సభ్యులు తమ గ్రామానికి చెందిన కోమన్ పల్లి సనిత్ రెడ్డి అనే యువకునికి అగ్రికల్చర్ ఇన్ కం సర్టిఫికెట్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారని చెప్పారు. 12 ఎకరాల వ్యవసాయ భూమికి రూ.18 లక్షల విలువ ఉన్నట్లు సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా చివరి రోజు రూ.6 లక్షల పైచిలుకు విలువ ఉన్నట్లు సర్టిఫికెట్ ఇవ్వడం వలన యువకునికి జరిగిన నష్టం గురించి వివరించారు. రాంపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులలో కొందరు తహసిల్దార్ గజానన్ డబ్బులు డిమాండ్ చేస్తూ పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆర్మూర్ తహసిల్దార్ గజానన్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంథని గ్రామ యువకునికి అగ్రికల్చర్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతులు వ్యాపారులు కాదని వారికి భూమి తప్ప ఇంకేముంటుందని అడిగారు. డబ్బులు ఇస్తేనే నీవు, డిటి పనిచేస్తారా సస్పెండ్ చేయిస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వరం పనులు చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని లేకుంటే ఇద్దరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి యత్నిస్తుండగా మీలాంటి అధికారుల వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని చెప్పారు. తొందరలో ఆర్మూర్ కు వచ్చి రెవెన్యూ పై సమీక్ష చేస్తానని చెప్పారు. అనంతరం మంథని కేంద్రంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేస్తానని మంథని, రాంపూర్, మిర్ధాపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కోరారు



తెలంగాణ కేసరి : వైరా నియోజకవర్గ ప్రతినిధి జనవరి 20

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి కార్మికులకు 12 వేల రూపాయల స్కీం అందజేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నన్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ కార్డులు లేని పేదలందరికీ 12 వేల రూపాయలు నగదు వర్తింపజేయాలని పేదలకు రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు మున్సిపాలిటీల్లో కార్పొరేషన్ లో ఉపాధి కార్డులు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని కోరారు రేపటి నుంచి జరిగే గ్రామసభల్లో వార్డుల వారీగా ఉపాధి హామీ కార్మికులను గుర్తించాలని కోరారు అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాంఅని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చలపతిరావు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరావు మచ్చామని నిరుపేదలు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి

## -ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




తెలంగాణ కేసరి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 20:

ఎంసీపీఐ యు పార్టీ ఆఫీసులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని పది రోజులుగా రాష్ట్రంలోని నెట్వర్క్ ఆసుపత్రిలన్నీ డయాలసిస్ లాంటి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని రకాల సేవలను నిలిపివేశాయని ప్రైవేట్ ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ కౌంటర్లను యాజమాన్యాలు మూసివేసాయని దీంతో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోగ్యశ్రీ కార్డు పట్టుకొని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే చికిత్స లభిస్తుందని భావించిన నిరుపేదల కంట్లో కారం కొట్టి నోట్లో బెల్లం పెట్టినట్టుగా ఈ రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుంది 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందిన రోగులు ఇప్పుడు ఈ పథకం పరిధి పది లక్షలకు పెరిగిన ఉపయోగం లేకుండా పోతుందని, ఆరోగ్యశ్రీ పరిధిలో అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం కొన్ని పరీక్షలు మాత్రమే ఉచితంగా చేస్తూ ఆరోగ్యశ్రీ పరిధిలో రావని డబ్బులు చెల్లించి పరీక్షలు చేయించుకోవాలని ప్రైవేటు యాజమాన్యాలు చెబుతుండడంతో అనారోగ్య బారిన పడిన నిజమైన పేద ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకునే స్థితి లేక వెను తిరుగుతున్నారని ఆరోగ్య శ్రీ పరిధిలో అన్ని వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారిందని ఆస్పత్రులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శ్రీ వారు నిలిచిపోయిన దుస్థితి నెలకొందని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో డబ్బులు చెల్లించి వైద్య చికిత్స పొందుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలను చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధించాలని వైద్యం అందించాలని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆకాష్, చందు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# రైతు దీక్షకు అనుమతి ఇవ్వలేదంటేనే ప్రభుత్వం యొక్క డొల్లతనం బయటపడుతుంది

తెలంగాణ కేసరి ఆత్మకూరు యం జనవరి 20 యాదాద్రి

రుణమాఫీ,చేయకుండా, రైతు భరోసా పదిహేను వేలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసింది నల్లగొండలో రైతుదీక్ష చేసి తీరుతాం అనుమతులు ఇచ్చిన ఇవ్వకున్న దీక్ష జరుగుతుంది రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలి.ఎన్ని కేస్ లు పెట్టిన కాంగ్రెసు ను నిలదిస్తూనే ఉంటాంకాంగ్రెస్ నువెంటాడుతాం, వేటాడుతాం. అన్నదాతలకు భరోసాగా. పోరాటం చేస్తాం అని ఆలేరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బుడిద బిక్షమయ్య గౌడ్ చెపారు.



# నిరుపేద వైశ్య కుటుంబానికి చేయూత .....



హుజురాబాద్ తెలంగాణ కేసరి జనవరి 20

హుజరాబాద్ పట్టణం లో గత కొద్ది రోజుల క్రితం మాడ మహేందర్ అనే నిరుపేద వైశ్యుడు మృతి చెందడం జరిగింది.వారి ఆర్థిక పరిస్థితిని చూసి మున్సిపల్ చైర్ పర్స న్ గందె రాధికా శ్రీనివాస్ గార్ల సూచన మేరకు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్,కార్యదర్శి నూక శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు దాతల సహ కారంతో దహన సంస్కారాలు మరియు వారి పోషణ కొరకు 1 లక్ష 18 వేల రూపా యలను విరాళాలుగా సేకరించి వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించడం జరిగింది.మాడ మహేందర్ కుటుంబ సభ్యులు చైర్మన్ గందే రాధికా-శ్రీనివాస్ కు మరియు ఆర్య వైశ్య సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పెద్దలు కోశాధికారి రేణికుంట్ల సురేష్ ,పాల కృష్ణ మూర్తి,చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న ,ఐత సురేందర్ ,అప్పన రమేష్ , చందా నగేష్, పాల్గొన్నారు

# రేషన్ కార్డు ఎంపిక సర్వే పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

## -రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## ఉప్పల్ లో రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ల విస్తృత పర్యటన



ఉప్పల్ జనవరి 20 తెలంగాణ కేసరి

అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఉప్పల్ డివిజన్ కురుమనగర్, కుమ్మరి బస్తిలలో జరుగుతున్న రేషన్ కార్డుల అర్హుల ఎంపిక సర్వేను సోమవారం రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్ ,టి శ్రీనివాస్ రెడ్డి ,గోవింద్ కుమార్ స్వామి ,లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,గోవింద్ ,సందీప్ గౌడ్ , మాశెట్టి రాఘవేంద్ర. మీనంపెల్లి ఆండాలు,భాస్కర్ రెడ్డి,సుమన్ రెడ్డి, పూజారి హనుమంతు, బూత్కూరి మదన్ గౌడ్,రవి,గుమ్మడిఎల్లి రాజు, శ్రీనివాస్.కిషోర్, ఖానా గౌడ్,సాయి, తీగ గిరి, శ్రీకర్, అక్కు రవి ,పి రామచందర్ ,మేడిశెట్టి క్లైమేట్ ,సుధాకర్ రెడ్డి ,సత్యనారాయణ చారి, ఏ రమేష్ ,నాగరాజు ,ఎండి మాజీద్, బీరప్ప ,రాజు చారి అమృత, బిక్షపతి ,సురేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాలపైన అవగాహన



తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:

జాతీయ భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్‌లో గల రామకృష్ణ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగి నది. ఇట్టి కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ మైనర్లు బైకులు డ్రైవ్ చేయొద్దని చెప్పి హెల్మెట్ లేకుండా, లైసెన్సులు సరైన పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేయొద్దు అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణం చేయమని తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కిరణ్, రాహుల్, ఐరాడ్ జిల్లా మేనేజర్ వర్షా నిహాంత్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్-2025 ఆవిష్కరణ

### క్యాలెండర్ ను ఆవిష్కరించిన సంఘం సలహాదారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్



**ఉప్పల్ జనవరి 20 తెలంగాణ కేసరి**

చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం సమావేశం సంఘం సలహాదారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జల్లి మోహన్ చేతుల మీదుగా చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్-2026 ను సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. జల్లి మోహన్ అన్న మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అన్ని విధాల సంఘానికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటాను అన్నారు. సంఘం బలోపేతానికి సభ్యులు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పలుగుల యాదగిరి, ఉపాధ్యక్షులు నాగు నరసింహ, దుబ్బాని నవీన్, జనరల్ సెక్రెటరీ పార్వతం వెంకటేష్, కోశాధికారి పలుగుల నరేష్ కుమార్, మొట్టే పున్నం రాజు, జల్లి ప్రశాంత్, జల్లి శరత్, తోట సమ్మయ్య లతోపాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పశువైద్య శిభిరం విజయవంతం





**తెలంగాణ కేసరి తొగుట జనవరి 20**

తొగుట: మండలంలోని వెంకటరావుపేటలో పశుగణాభివృద్ధి సంఘం మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా గోపాలమిత్రుల సహకారంతో సోమవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతమైందని తొగుట పశువైద్యులు రమేష్ తెలిపారు... ఈ కార్యక్రమంలో

18-పశువులకు గర్భని నిర్ధారణ పరీక్షలు

6-పశువులకు గర్భధారణ టీకాలు

4-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు

16-పశువులకు సాధారణ చికిత్సలు

27-దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను ఉచిత పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, వి ఏ శ్రీనివాస్ పురుషోత్తం గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్ గోపాలమిత్ర వాజీద్ పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఓబిసి మోర్చా, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం



**తెలంగాణ కేసరి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 20**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో, ప్రజాదర్బార్ లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి జవహర్ నగర్ లో ప్రభుత్వ సర్వే నెం అయిన 704 %డ% 706 ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలానికి వెంటనే కట్టుదిట్టమైన భద్రత పరమైన ఫెన్సింగ్ బౌండ్రిని ఏర్పాటు చేసి, తొలగించిన క్రీడా మైదాన బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేసి యువ క్రీడాకారులకు ఉపయోగపడేలా చేయాలని ప్రజాదర్బాల్లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ అయిన విజయేందర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి మీరు వెంటనే ఆ క్రీడా మైదాన స్థలాన్ని ఆటలు ఆడే విధంగా ఉపయోగించుకోవాలని , ఎవరైనా వచ్చి అభ్యంతరం తెలియజేస్తే మాకు రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని చెప్పడం జరిగింది. జవహర్ నగర్ లోని ప్రభుత్వం సర్వేనెంబర్ 704, మరియు 706 ఆట స్థలం కోసం కేటాయించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం సూచిక బోర్డు మాయం చేసిన విషయంలో తక్షణమే విచారణ చేపట్టి కారకులను శిక్షించి క్రీడ స్థలాన్ని కాపాడలని రంగుల శంకర్ నేత అన్నారు. గత 2020 సంవత్సరంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇదే ఆట స్థలం విషయంలో పలుమార్లు అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు గారికి మరియు అప్పటి తాసిల్దార్ గౌతం కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2020లో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించగా టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు. అ కేటాయించిన స్థలంలో క్రీడా మైదానం సూచిక బోర్డులు సైతం మాయం చేశారు. మరియు అక్కడ దర్జాగా నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారు. 30 సంవత్సరాలుగా 6000 పైచిలుకు ఎకరాల్లో దాదాపు 3 లక్షల జనాభా నివసించే జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటివరకు కనీసం ఒక పార్కు మరియు ఆటస్థలం లేకపోవడం అత్యంత దారుణం అందున ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేయలేక కనీసం కాపాడలేని ఏమాత్రం చిత్తశుద్ధి లేని ఇక్కడ రాజకీయ వ్యవస్థ మరియు అధికార వ్యవస్థ ఉండడం నిజంగా సిగ్గుచేటు ఈ విషయంలో అధికార ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ జరిపించి ఐదు ఎకరాల క్రీడా స్థలాన్ని కాపాడే విధంగా తగు చర్యలు తీసు కోవాలి. లేని ఎడల రాష్ట్ర బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ, లక్ష్మీ రెడ్డి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు, మహేష్ గౌడ్ సెక్రటరీ, కే శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, నోముల సాయినాథ్, బాలకృష్ణ, భాను ప్రకాష్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమాధానం చెప్పలేకనే

# పక్కకు తప్పుకుంటున్న ప్రశాంత్ రెడ్డి

**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిది జనవరి 20:**

ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోబడిన ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా ప్రభుత్వం పైనే నిందలు వేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉంది. టిఆర్ఎస్ అధికారంలో ఉన్న చివరి రెండు సంవత్సరాలలో పెండింగ్లో ఉంచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుంటే వాటిని పంచే కార్యక్రమంలో వేల్పూర్, భీమ్గల్,ముప్కల్, కమ్మరపల్లి ప్రాంతాలలో ప్రశాంత్ రెడ్డిని ప్రజలు ప్రశ్నించినందుకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నీ బహిష్కరిస్తున్న అని చెప్పి ప్రశాంత్ రెడ్డి పక్కకు తప్పుకోవడం జరిగింది. ఒకవేళ ప్రశాంత్ రెడ్డి తులం బంగారం ఇవ్వడం లేదు అని చెక్కుల పంపిణీ బహిష్కరిస్తే గడిచిన సంవత్సర కాలంగా ఎందుకు చెక్కులు పంపిణీ చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రశాంత్ రెడ్డి పైన ఉంది. గ్రామాలలో మహిళలు ప్రశాంత్ రెడ్డిని నిలదీసి గతంలో మీరు అధికారంలో ఉన్న రెండు సంవత్సరాలలో ఎందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదు అని ప్రశ్నించడంతో వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు మోపి పక్కకు తప్పుకుంటున్న అని చెప్పడం జరిగింది. ప్రశాంత్ రెడ్డి తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే సమయం కూడా లేదు అందుకే గత మూడు నెలల క్రితం మంజూరైన చెక్కులను కూడా బాల్కొండలో ఇప్పటివరకు పంచలేదు. ఎందుకంటే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముందుకు వస్తే ఎక్కడ ప్రజలు ప్రశ్నిస్తారో ఎక్కడ తప్పులు బయట పడతాయో అని భయంతోనే పక్కకు తప్పుకున్నాడు. ప్రజా ప్రతినిధిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి వచ్చిన రాకున్నా ప్రజలకు మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల సమయం ముగియకముందే అధికారులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ,ప్రశాంత్ రెడ్డి చేసిన నిర్లక్ష్యం వల్లనే రెండు సంవత్సరాలు లబ్ధిదారులకు చెక్కులు రాకుండా ఆలస్యం అయ్యాయి. కావున వెంటనే ప్రశాంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు క్షమాపణ చెప్పాలి. టిఆర్ఎస్ బిజెపి చెప్పే అబద్ధపు మాటలను ప్రజలు నమ్మవద్దని గతంలో వారు నిర్లక్ష్యంతో పెండింగ్లో ఉంచిన చెక్కులను, బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తూనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం గాని, రైతులకు రైతు రుణమాఫీ చేయడం గానీ, అదే విధంగా ఈనెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్తుంటే ప్రభుత్వం చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలలో పాలుపంచుకొని ప్రశాంత్ రెడ్డి కేవలం తులం బంగారం పేరుతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ బహిష్కరించడం చూస్తుంటే కేవలం ఇది ప్రజలకు సమాధానం చెప్పలేకనే గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రశాంత్ రెడ్డి చేసిన తప్పులు బయటపడతాయనే ఆలోచనతో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తూ ప్రజల మధ్యకు రాకుండా పక్కకు తప్పుకుంటున్నాడు. కావున వెంటనే ప్రశాంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు క్షమాపణ చెప్పాలి.



# ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్



**తెలంగాణ కేసరి నిజామాబాద్,ప్రతినిధి జనవరి 20:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

# నెల రోజులైనా తెరుచుకోని క్రిటికల్ కేర్ సెంటర్





### ప్రారంభించారు తాళం వేశారు పరికరాలు లేకున్నా మంత్రిచే హడావిడిగా ప్రారంభోత్సవం

**తెలంగాణ కేసరి నిజామాబాద్,ప్రతినిధి జనవరి 20:**

ప్రభుత్వం హడావిడిగా చేస్తున్న ప్రారంభోత్సవాలు కేవలం ప్రచారం కోసమేనా అంటే అవుననే చెప్పాలి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన కొత్త బిల్డింగ్ లో నెల క్రితం క్రిటికల్ కేర్ యూనిట్ ను రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. దీని పక్కనే మాతాశిశు సంక్షేమ ఆసుపత్రి ఉంది. దీనికి తాళంవేసే ఉంటుంది. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించిన తర్వాత రోజు నుంచి తాళం వేసి ఉంది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ భవన నిర్మాణం పూర్తయింది. అదే





బిల్డింగ్ లో గత నెల (డిసెంబర్) 22న మంత్రి క్రిటికల్ కేర్ సెంటర్,మాతాశిశు ఆసుపత్రులను ప్రారంభించారు. కేవలం బిల్డింగ్ కు పేర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రారంభించేశారు. వీటిలో ఎలాంటి పరికరాలు, ఏర్పాట్లు లేకుండానే ప్రారంభించినట్లు కనిపిస్తుంది. వీటి విషయమై ఆరా తీస్తే భవనం ఇంతవరకు ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించనట్లు తెలిసింది. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర మంత్రులు చెపుతున్న మాటలకు చేతలకు పొంతన ఉందా!. ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు ప్రారంభించించక పోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను వివరణ కోరగా పరికరాలు ఒక్కొక్కటిగా వస్తున్నాయన్నారు. అన్ని పరికరాలు వచ్చిన తర్వాత వైద్య సేవలు ప్రారంభిస్తామన్నారు. ఇంక ఎంతకాలం పడుతుందో వేచి చూడాలి.

# గిరిజన దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఐటీడీఏ పీఓ రాహుల్

**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 20**



సంక్రాంతి పండుగ సెలవులు వినియోగించుకొని, తిరిగి వారి వారి పాఠశాలలకు చేరుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చలికాలం వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, పిల్లల మానసిక స్థితిగతులను సంబంధిత హెచ్ఎం, వార్డెన్ గమనించి వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కులాంతర వివాహం ప్రోత్సాహకం ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పిం చారని ఆయన అన్నారు. ములకలపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు బోరు, మోటారు, కరెంటు ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ పోడు భూములలో విద్యుత్ లైన్ కల్పించుట కొరకు, గుండాల మండలం దామరతోగు గ్రామానికి చెందిన రవి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన రామయ్య మరియు 12 మంది గిరిజనులు తమ పొలాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దేవా తమ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన సంగీత సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇప్పించుట కొరకు, అన్నపురెడ్డిపల్లి మండలం కు చెందిన చిన్నయ్య దేవస్థానం భూములకు సంబంధించిన కౌలు ఇప్పించుట గురించి దరఖాస్తులు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్ లో నమోదుతో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం నాగార్జునరావు, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఏపీ డి ఓ అశోక్ కుమార్, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణ రావు,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది జోగారావు, మమత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**ప్రజాభిప్రాయం మేరకు,**
**ప్రజల సమ్మతితో గ్రామసభలు**
**గ్రామ సభలలో సంక్షేమ పథకాలు**
**అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి**
**చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి,**
**ఇది నిరంతర ప్రక్రియ**
**గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు**
**స్వీకరించడానికి ప్రత్యేకమైన**
**కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం జనవరి 20**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి, వ్యవసాయ శాఖ ఏడి లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి.....!

**ఎంబి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్**
**సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ రాహుల్ కి వినతి పత్రం**

**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 20**



భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ,ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఇళ్లను కాపాడండి అర్హులైన పేదలకు ఇవ్వండి..

**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20**



రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధ చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత %ఎం% రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం పేదల కళను సాకారం చేయటం కోసం కట్టుబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిదిలఅవస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్బంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండ గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెల్లాట%శీ% జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబలు తలదచుకొనే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్వలను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతె సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హేచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించింది కాబట్టి ఇప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు ముఖ్యమంత్రి %ఎం% రాజశేఖర్రెడ్డి ఆశయాలను సాధించటం కోసం జిల్లా మంత్రులు కృషి చెయ్యలని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పేదలకు తలదచుకునే అవకాశం ఇవ్వాలని సాంబాశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్, జాలా నర్సింహారావ్, ఎండీ రెహమాన్, శేఖర్నాయక్, ఎస్ కే చానా, మొహమ్మద్ రఫీ, ఎండీ అదిల్, ఎండీ అతిక్ తదితరులు పాల్గున్నారు..

# జర్నలిస్టు రమేష్ మృతికి సంతాపం

**నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**తెలంగాణ కేసరి హైదరాబాద్ జనవరి 20**



అమీర్ పేట ప్రాంతంలో ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్ కు పలువురు జర్నలిస్టులు నివాళులర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య
జర్నలిస్టు రమేష్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి గోపాల్ తదితరులు నివాళులర్పించారు. కాగా మరణించిన జర్నలిస్టు రమేష్ భౌతి కాయానికి సోమవారం గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అక్కడి నుంచి ఆయన భౌతిక కాయాన్ని వెంగళరావునగర్ లోని అతని ఇంటికి తీసుకువెళ్ళి కొద్ది సేపు ఉంచారు. అక్కడి నుంచి అంత్యక్రియల కోసం సాయంత్రం ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా జోన్నలగడ్డకు తరలించారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

**దళారులను నమ్మి మోసపోకండి**
**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**తెలంగాణ కేసరి కొత్తగూడెం జనవరి 20**



అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని లబ్ధిదారులెవరు కూడ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజాప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుతో పాటు ఇంకొన్ని పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని నాగా సీతారాములు హామీ ఇచ్చారు. ఇప్పటికే జరిగిన ఇందిరమ్మ కమిటీల సర్వే ఆధారంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించడం జరుగుతుందని, 21 నుండి 24 వరకు జరిగే వార్డు సభలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ తరుణంలో సంక్షేమ పథకాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా దళారులు మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తే వారి గురించి అధికారులకు, పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎలాంటి అవినీతి అక్రమాలు, వివక్ష లేకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**

**తెలంగాణ కేసరి భద్రాచలం జనవరి 20**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.






# తాయో సీడ్స్ కంపెనీ 'రెడ్ హాట్" మిరప క్షేత్ర ప్రదర్శన

**తెలంగాణ కేసరి జూలూరుపాడు జనవరి 20**

మండల పరిధిలోని గుండ్లరేవు గ్రామానికి చెందిన భూక్య రాము సాగు చేసిన తాయో సీడ్స్ వారి రెడ్ హాట్ మిరప తోటలో సోమవారం ఆ కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ టిఎస్-ఎమ్ చెన్న శ్రీధర్ మాట్లాడుతూ అన్నదాత సేవలో నాణ్యమైన విత్తనాలు సంఫరా చేసి రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు తాయో కంపెనీకి చెందిన రెడ్ హాట్ అనే మిరప విత్తనాలు రైతులకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. ఈ రకం మిరప విత్తనాలు తెగుళ్లను తట్టుకొని, మంచి సైజు, ఆకర్షనీయమైన రంగు కలిగి, మంచి దిగుగుడులు వస్తాయని తెలిపారు. అలాగే మిరప పంటలో తీసుకోవాల్సిన మెళకువలను రైతులకు వివరించారు. ఈ మిరప క్షేత్ర ప్రదర్శనకు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సూమారు 300 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజెస్ నాగేశ్వరరావు, డీలర్ నున్న విజయ్, కంపెనీ సిబ్బంది ఉపేందర్ రైతులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల అమలు

## అర్హులందరికీ న్యాయం చేయనున్న జిల్లా యంత్రాంగం

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 20**

రంగారెడ్డి జిల్లా 20 జనవరి గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.

రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, సీఈఓ కృష్ణ రెడ్డి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై, ఎంపిడిఒలు, వ్యవసాయ అధికారులు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని అన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని, ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి, గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించేటప్పుడు కుటుంబ యజమాని నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని, రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.

# గ్రామ సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి!

## జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ



**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 20**

గ్రామసభలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో 21వ తేదీ మంగళవారం జరుగనున్న గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్న సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ఈ నెల 26 న శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, నూతన రేషక్ కార్డులు జారీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు క్షేత్రస్థాయి విచారణ చేశారన్నారు. అట్టి జాభితాను గ్రామ సభలలో ఫైనల్ చేయనున్నామని తెలిపారు.

ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృతమెన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు త్రాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో మండల, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారు లు పాల్గొనాలని సూచించారు. విధులు నికేటాయించి న సిబ్బంది, అధికారులు తప్పని సరిగా గ్రామసభల్లో పాల్గొనాలని ఎలాంటి. మినహాయింపు లేదని ఆయన స్పష్టంగా చేశారు. అత్యవసర పరిస్థితిలో తన అనుమతి తీసుకోవాలని, గ్రామ సభలకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలు నిర్వహణలో పక్కాగా మినిట్స్ నమోదు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు.

అంతకు ముందు రాఘవరెడ్డిపేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు. నమోదులు పరిశీలించి, వంగా మల్లయ్య ఇచ్చిన సమాచారం వాస్తవమా కాదా మల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 87 సమస్యలకు తక్షణ పరిష్కార చర్యలతో కలెక్టర్ ఆదేశాలు

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 20**



రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి (87) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (87) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ శాఖ%-% 38, ప్రజాపాలన దరఖాస్తులు %-% 10, పిడి హౌసింగ్-9, మొత్తం 87 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి నిర్వహించే గ్రామసభల గురించి మున్సిపాలిటీల వార్డుల్లో, గ్రామ పంచాయతీలలో ముందుగా ప్రజలకు తెలిసే విధంగా టామ్ టామ్ వేయించాలని సూచించారు. ఏమైన సమస్యలు ఎదురైతే సమాచారం అందించడానికి సంబంధిత శాఖల పరిధిలో కంట్రోల్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధితల శాఖలకు వచ్చిన సమస్యల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందించినట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయుటకు వీలవుతుందని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది

## సర్వే పల్లి రాధ కృష్ణన్ జన్మ దినం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సోమవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో డాక్టర్ సర్వే పల్లి రాధ కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల దినోత్సవం, గురు పూజోత్సవం 2024 ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 12 మందిని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి, నగర మేయర్ నీతూ కిరణ్, నూడ చైర్మన్ కేశ వేణు విచ్చేశారు.ముందుగా డాక్టర్ సర్వే పల్లి రాధ కృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్తుల భవిష్యత్ తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కోసం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయంలో విద్యను పట్టించుకోలేదని, 6 శాతం కూడా విద్యా అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, పాఠశాలకు కావలసిన ఇన్ఫ్రా స్టక్చర్ అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 శాతం నిధులు కేటాయించడంతో పాటు, విద్యా శాఖ అభివృద్ధి రూ. 1200 కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు అన్ని తెలుసని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ఉపాధ్యాయులకు ప్రమోషన్, పి అర్ సి విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.ఉపాధ్యాయులు నాలుగు గోడల మధ్య పాఠాలు బోధించమే కాకుండా ప్రాక్టికల్ గా చూపించినపుడు విద్యార్థికి తొందరగా అర్థం అవుతుందన్నారు.పాఠశాలలో చదివే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను ఎదిగేలా చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికై చిత్త శుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, 25 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ.పాఠశాలలో ఉంటే 30 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఒక్కొక్క విద్యార్థికి కోసం ప్రభుత్వం 90 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని, నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.

అంగన్ వాడి లకు అనుసంధానం చేస్తూ, ప్రైవేట్ కు వెళ్లకుండ ప్రైమరీ పాఠశాలకు లింక్ చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడవచ్చున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉపాధ్యాయులు సమాజంలో గౌరవించబడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు విషయంలో,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉన్నదన్నారు. ఈ సందర్భంగా నగరం మేయర్ నీతు కిరణ్ మాట్లాడుతూ.. అలుపెరుగని కృషిని అందిస్తూ, విద్యార్థుల శ్రేయస్సుకు అనునిత్యం సేవలు అందిస్తుంది ఉపాధ్యాయులన్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు గ్రామ గ్రామానికి వెళ్లి విద్యను అందించడం కోసం రెండు మూడు బస్సులు ఎక్కుతూ దిగుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. వారి సేవలు అమోఘమని, ఏ రంగంలోనైనా రాణించాలంటే అది ఉపాధ్యాయుల అందించిన విద్య వల్లనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీతయ్య, బీసీటి యు అద్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, పి అర్ టి యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఘణపురం దేవేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయాంజాల్ అభివృద్ధికి భారీ నిధులు

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 20**





తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల అభివృద్ధికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో, 81 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడినట్లు తెలిపారు.

ఈ నిధులతో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం, ఆధునిక మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయబడతాయి.

వేగవంతమైన అభివృద్ధి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి గ్రామం మరియు పట్టణం అభివృద్ధి చెందడమే నా ప్రాధాన్యత. తుర్కయాంజాల్ ప్రాంతాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. ప్రముఖుల హాజరు ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సంబంధిత అధికారులు, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల ముఖ్యాంశాలు అప్రోచ్ రోడ్లు మెరుగైన రవాణా సౌకర్యాల కోసం. డ్రైనేజీ వ్యవస్థలు తుపానులు, వరదల ప్రభావాన్ని తగ్గించడానికి. మౌలిక సదుపాయాలు ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం. ఈ ప్రాజెక్టుల ద్వారా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఆర్థిక మరియు సామాజిక పురోగతికి దోహదపడుతుందని మల్ రెడ్డి రాంరెడ్డి గారు తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలతో తుర్కయాంజాల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# క్యారమ్స్ ఆటతో కనుచూపు మెరుగవుతుంది

## జిల్లాజడ్జి సునీత



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

ఆటపాటలతో ఆనందం పెరిగి,మానసిక ప్రశాంతత చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.సోమవారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో క్యారమ్స్ ఆటలపోటీలను ప్రారంభించి కొద్దిసేపు క్యారమ్స్ ఆడారు.అనంతరం మాట్లాడుతూ మనుషుల నిత్యజీవనంలో ఆటపాటలు ఉంటేనే సంతోషాలు వెల్లివిరుస్థాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం జరుపుకోనున్న శుభతరుణంలో బార్ అసోసియేషన్ వివిధ రకాల క్రీడా కార్యక్రమాలు చేపట్టడం ముదావహమని ఆమె కొనియాడారు. క్యారమ్స్ పై ఆడేటపుడు దృష్టికోణం క్యారమ్స్ పై ఉండటం వలన కనుచూపు మెరుగు పడుతుందని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొనే న్యాయవాదులు, న్యాయమూర్థులు క్రీడాపోటీలతో స్వా%శ%తన పొందగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యాక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పల్,క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్,న్యాయవాదులు ఎర్రం విగ్నేష్,మానిక్ రాజు,ఆశ నారాయణ, సుజిత్, రణదీశ్, అరేటి,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిపి ఆర్టిజన్ కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం!

## కేటిపిపిలో తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్ష"

**తెలంగాణ కేసరి జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 20**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ విద్యుత్ అర్టీజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కెటిపిపి జెఎసి చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు బీరెల్లి రాజు ల ఆద్వర్యంలో రాష్ట్ర జెఎసి చైర్మన్ కె. ఈశ్వర్ రావు వారి చేతుల మీదుగా ప్రారంభమైన విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు కోర్ట్ పర్మినెంట్ చేసుకొమ్మని విద్యుత్ సంస్థలకు చెప్పినప్పటికి పర్మినెంట్ చెయ్యడంలేదు గత ప్రభుత్వం అసెంబ్లీలో లో లెక్కలు చూపించింది కానీ పర్మినెంట్ చెయ్యలేదు నేటి ప్రభుత్వం గతంలో పాదయాత్రల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు మేము అధికారంలోకి వచ్చినంక మిమ్ములను పర్మినెట్ చేస్తామని చెప్పినారు. ప్రభుత్వం కొలువుతీరి సంవత్సరం అయినది మేము దరఖాస్తు పెట్టిన పట్టించుకోవడంలేదని వారన్నారు. స్పందనలేదు కావున మేము విద్యుత్ ఆర్టిసన్ కార్మికులం రాష్ట్ర వ్యాపితంగా ప్రభుత్వానికి డిపార్మెంటుకు శాంతియుతంగా నిరసన కారిక్రమాలు చేస్తున్నాము. విద్యుత్ ఉత్పాదన ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను సంస్థకు నష్టం కలుగకుండా రిలేనిరాహార దీక్షలు చేస్తున్నాము అని వారన్నారు. ప్రభుత్వం స్పందించి మమ్ములను పూర్తిస్తాయి పర్మినెంట్ చెయ్యాలని విన్నవిస్తున్నాము వారు అన్నారు. రిలే నిరాహారదీక్షలకు సంఘీభావం తెలిపిన బి.ఎం.ఎస్. కెటిపిపి రిజినల్ అధ్యక్షులు కొండా శ్రీనివాస్, చిలువేరు మల్లయ్య, కోల శ్యాం, తదితరులు సంఘీభావం తెలిపారు. నిరాహార దీక్షలో పాల్గొన్నవారు బానోతు నరసింహ థామ్సన్, జెగ్గారావు, రామనాయక్, రగోతంరెడ్డి,బాలు, భీమా నాయక్,మంజు నాయక్, రవిందర్, రమేష్, శ్రీనివాస్, సమీరోద్దీన్ సంపత్ రావు రమేష్, గోపి, సందీప్, హరికృష్ణ, తిరుపతి, పురుషోత్తం, కుమారస్వామి, హేమనాయక్ ల తో పాటు కెటిపిపిలోని ఆర్టిజన్ కార్మికులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.




# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ కేసరి,రామన్నపేట,జనవరి 20**

తమతో పాటు చదువుకున్న బాల్య స్నేహితుడి కుటుంబ సభ్యలకు ఇంద్రపాలనగరం(తుమ్మల గూడెం)1988-89 జిల్లా పరిషత్ హై స్కూల్ బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు.వలిగొండ మండలం లోతుకుంట గ్రామానికి చెందిన పాక స్వామి ఇటీవల మృతి చెందారు.తుమ్మల గూడెం గ్రామ చిన్ననాటి మిత్రులు సోమవారం పాక స్వామి దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చిన్ననాటి మిత్రుడు పాక స్వామి మరణం బాధాకరమని అన్నారు.తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చినా తాము ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు బుచ్చి దాసు గౌడ్,శ్రీ కాంత్ రెడ్డి,జనార్ధన్,నా గ రాజు,రాస సంభోగ్,బాల స్వామి,బోదాస్ నరసింహ,సిహెచ్ స్వామి, %ఖా% జానాచారి,కొండలు,లింగారెడ్డి,ఎర్రం శ్రీశైలం,వెంకటేష్ గౌడ్,బాల మల్లేష్,గొర్ల సత్యనారాయణ,భోగి రమేష్,సత్యనారాయణ,మహేష్,రవీందర్,మల్లం నరసింహ గౌడ్,వెలకుర్తి అనంత చారి,రవ్వ పాండు,మోదుగుంట కృష్ణ,వేముల నరసింహ,నల్ల మంజుల,దుద్యాల మంజుల,అంబాల సునీత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కేసరి
మంగళవారం 21 జనవరి 2025

# పోలీస్ అంటే ఏకత్వం సహకారం మరియు సమానత్వం న్యాయకత్వం

**తెలంగాణ కేసరి మహబూబ్నగర్ జనవరి 20**

జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్ నందు జరిగే 3%తీం% తెలంగాణ పోలీసు గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ 2024-25 కు, జోగులాంబ జోన్ తరపున సెలెక్ట్ అయిన క్రీడా కరులను ఉద్దేశించి మాట్లాడిన జోగులాంబ జోన్-7 %ణ×+% శ్రీ ఎల్. ఏస్. చౌహన్, 3వ తెలంగాణ పోలీసు గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ 2024-25 కోసం జోగులాంబ జోన్-7 జోనల్ టీమ్ సెలక్షన్లో పాల్గొన్న మీ అందరినీహృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మీ ప్రతిభ, నిబద్ధత, మరియు కష్టపడే ధోరణి ఇవన్నీ నేటి మీ స్థానానికి మిమ్మల్ని చేర్చాయి. మన పోలీసు శాఖ కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, మరియు సమూహ చైతన్యానికి నిలువెత్తు నిదర్శనం కావాలి. ఈ క్రీడలు మనకు కేవలం ఫిట్‌నెస్‌ను మాత్రమే కాకుండా ఏకత్వం, సహకారం, మరియు నాయకత్వం అనే విలువలను నేర్పిస్తాయి.మీరు రోజూ విధుల్లో ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను చూసి మీ ధైర్యానికి నేను గర్వపడుతున్నాను. ఆటలు కూడా అంతే! ఇవి మనకు జీవితం ఎప్పుడూ సులభం కాకపోతే ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తాయి. ఓటమి అంటే ఎప్పుడూ అర్థం కాదుబీ అది మరింత మెరుగుపడటానికి గొప్ప అవకాశం.మీరు సెలెక్ట్ కావడం అంటే మీ శక్తి, ప్రతిభ, మరియు పట్టుదలను రుజువు చేసింది. కానీ ఇది కేవలం ఆరంభం మాత్రమే. స్టేట్ లెవెల్లో మరియు నేషనల్ లెవెల్లో మిమ్మల్ని మీరు నిలబెట్టుకునేందుకు మరింత కష్టపడి, మీ లక్ష్యాలను సాధించండి.మీరు మన జోన్ యొక్క ప్రతినిధులు మాత్రమే కాదు, పోలీస్ డిపార్ట్‌మెంట్ గర్వించే వారూ. మీ ప్రదర్శనతో మీరు తెలంగాణ పోలీస్ వ్యవస్థకు గౌరవం




తెస్తారు.మరింత నిబద్ధతతో సాధించగలిగే శక్తి మీలో ఉంది. ఆటలో గెలవడం కంటే సమష్టిగా ప్రయత్నించడం ముఖ్యమైనది. ఒకరినొకరు ప్రోత్సహించండి, బలహీనతలను అధిగమించండి, మరియు ఉత్కృష్టత కోసం కృషి చేయండి.ఈ పోటీల్లో మీరు ఎక్కడినుండి ప్రారంభించినా, ఎక్కడికి చేరినా, మీ ధైర్యం మరియు శ్రమకు ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి .జానకి అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పి సురేష్ కుమార్, నారాయణపేట %ూ=% అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టరు వియయేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు

**తెలంగాణ కేసరి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 20**

ఈ నెల 26 న కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ తో కలిసి జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో సమీకృత అధికారుల కార్యాలయ మిని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పి.ఎ. సిస్టమ్, త్రాగునీరు,పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధ, సంక్షేమ పథకాల పై సందేశ పుస్తకమును నిర్ధేశించిన సమయంలోపు రూపొందించాలని, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ లో మెడికల్ టీమ్ తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా అత్యంత ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాట్లు కు సన్నదంగా ఉండాలని సంబంధిత శాఖ అధికారులను




ఆదేశించారు. జిల్లా అధికారులు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.కార్యక్రమంలోసంబందిత ఎసిపి రాములు, ఎఓ రామోహన్, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకులు పసుల రామ్మూర్తి మరియు జూపాక సుదీర్ లపై రాజ ద్రోహం కేసు నమోదు చెయ్యాలి

**హుజురాబాద్ తెలంగాణ కేసరి జనవరి 20**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మరియు సామాజిక ఉద్యమాల సృష్టికర్త మంద కృష్ణ మాదిగ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులు పసుల రామ్మూర్తి , జూపాక సుధాకర్ లపైన తెలంగాణ ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ప్రజాసంఘాలు,ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు వారి పైన రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని సోమవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల గౌడ్ గారికి ఫిర్యాదు చేశారు.

గత 30 సంవత్సరాలుగా మాదిగలకోసం , సమాజం లోని అన్ని వర్గాల ప్రజలు కోసం తమ కుటుంబాన్ని పక్కనపెట్టి గుండె జబ్బుల పిల్లల కోసం, వృద్ధుల , వితంతువుల కోసం ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించి పెట్టిన కృష్ణ మాదిగ పైన మాల మహానాడు నాయకులు విమర్శలు చేయడం వారి అవివేకం, అహంకారమని మండిపడ్డారు. ఎస్సీలలో ఉన్న 59 ఉప కులాలకు సమన్యాయం జరగాలని అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ పైన మాల మహానాడు నాయకులు తమ తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి



జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి ప్రభాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుడు కలవల మల్లయ్య, అడ్వకేట్ కలకోటి శ్రావణ్, బొడ్డు సంజీవ్, మొలుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వెను వెంటనే పరిష్కారం

**తెలంగాణ కేసరి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 20**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



# తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరణ



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల నూతన సంవత్సర(2025) క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ మేడం చేతుల మీదుగా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆవిష్కరించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఉద్యోగులందరూ అంకితభావంతో పని చేస్తూ ,అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజారోగ్య సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో ఉండి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని దీనికోసం ప్రతి ఒక్క యూనియన్ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన తొందరగా పరిష్కరించాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడాలని ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ ,అసోసియేట్ అధ్యక్షులు యాదమ్మ, ఉపాధ్యక్షులు బేబీ రాణి, ప్రవీణ్ రెడ్డి, రవి గౌడ్ ,సాల్మన్ రాజు, దేవేందర్, గంగమని ,విజయ, కమల, రాజవ్వ యూనియన్ సభ్యులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు , ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుంది..



## అంబేద్కర్‌పై కాంగ్రెస్‌ది కపట ప్రేమ ...
## ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర...
## రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ కే ఉంది..
## 75 సంవత్సరాల భారత రాజ్యాంగ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంవిధాన్ గౌరవ్ అభియాన్ పేరిట కార్యక్రమాలు..
## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ....

**కరీంనగర్ తెలంగాణ కేసరి జనవరి 20**

భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ సన్నాక సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ అన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ డా. భీమ్ రావు అంబేద్కర్ ను పలుమార్లు అగౌరవపరిచిందన్నారు. అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్కే ఉందని , రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ దన్నారు. కాంగ్రెస్ విభజన ఎజెండాకు వ్యతిరేకంగా దేశాన్ని రక్షించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా బిజెపి ఎప్పుడు అంబేద్కర్ అడుగజాడల్లోనే నడుస్తుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బిజెపి కృషి చేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం కోసం కృషి చేసేందుకు , శాశ్వత స్ఫూర్తిని రగిలించేందుకు అంబేద్కర్ జీవితానికి సంబంధించిన కీలక ప్రదేశాలను బిజెపి మోడీ ప్రభుత్వం పంచ తీర్థంగా మార్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటతోనే 370 ఆర్టికల్ రద్దు జరిగిందన్నారు. బిజెపి రిజర్వేషన్ లను పొడిగించిందని, అట్రాసిటీ చట్టాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. బిజెపి అంబేద్కర్. ను గౌరవిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తుంటే కాంగ్రెస్ బిజెపి పై దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని , రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని , సంవిదాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పార్టీ నిర్దేశించిన మేరకు కార్యక్రమాలు విజయవంతంగా జరగాలన్నారు. ముఖ్యంగా షెడ్యూలు కులాలు, తెగలు , మేధావులు , స్త్రీలు, యువత వంటి వర్గాల్లో , కాలేజీలు, హాస్టల్లో ప్రచారం నిర్వహించాలని, రాజ్యాంగ ప్రతులు పంపిణీ చేయాలన్నారు. 26వ తేదీ రిపబ్లిక్ డే వేడుకల రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించడంతోపాటు, భారత రాజ్యాంగ విలువలు సూత్రాల గురించి ప్రజల్లో తగిన అవగాహన కల్పించి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్ర ప్రసాద్, కొమల ఆంజనేయులు, కన్నెబోయిన ఓదెలు ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వాసాల రమేష్ ,బీజేపీ స%శీ%విధన్ జిల్లా కో ఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి ,ఎడవెల్లి శశిధర్ రెడ్డి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి ,ఎర్రవెల్లి సంపత్ రావు, జిల్లా అధికార ప్రతినిధి లు బొంతల కల్యాణ్ చంద్ర, అలివెలి సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, పుప్పాల రఘు ,మండల అధ్యక్షులు , మాజీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సంవిధన్ మండల కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లల గుర్తింపు సర్వే

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 20**

హుజురాబాద్ మండలంలో అన్ని వివిధ గ్రామాల్లో బడి బయట ఉండే పిల్లల గుర్తింపు కోసం విద్యాశాఖ ఆదేశాల మేరకు సీఆర్పీలు సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో 6 నుండి 14 సంవత్సరాలు, 15 నుండి 19 ఏళ్లలోపు వారు చదువు కోకపోవడానికి కారణాలను వారు సర్వే చేస్తున్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు 33 అంశాలతో కూడిన సర్వే పత్రాలను తీసుకొని సిఆర్పీలు, ఐఆర్పీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఈనెల 16 నుంచి మొదలైన సర్వే ఈనెల 25తో ముగుస్తుంది. ఈ సర్వేలో సిఆర్పీలు బడీడు వయసు ఉండి బడిలో చేరని వారిని గుర్తించడం, పాఠశాలల్లో చేరి 30 రోజులు గైహాజరై రానటువంటి వారిని గుర్తించి మళ్లీ పాఠశాలలో చేర్పించడం పై ప్రత్యేక దృష్టి సారించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు విద్యార్థి ఆధార్ సంఖ్య, చిరునామా, మాతృభాష చదువుకు దూరం కావడానికి కారణాలు సర్వే పత్రంలో నమోదు చేస్తున్నారు. సర్వే పత్రంలో అన్ని అంశాలను నమోదు చేస్తున్నారు. ఈ సర్వేలో వలస వచ్చి కోళ్ల ఫారాలు, ఇటికబట్టిల వద్ద కూలీలు ఎక్కువగా ఉండే చోట వారి పిల్లలను ప్రస్తుతం ఏ



విధంగా ఉంచారో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బడి బయట పిల్లలతో పాటుగా ప్రత్యేక అవసరాలు గుర్తించేందుకు కార్యచరణ సిద్ధం చేశారు. వ్యక్తిగతంగా పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు, కుటుంబ నేపథ్యం తదితర వివరాలను నివేదికలో పొందుపరచనున్నారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్ చదువులకు దూరంగా ఉన్న వారిని సర్వేలో గుర్తిస్తారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు గుండా రాజిరెడ్డి, దామోదర చారి, మాదం రవి బాబు, ఎస్. రమేష్, సుధామన్, అమరేందర్, ఐఆర్పీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**హుజురాబాద్, తెలంగాణ కేసరి: జనవరి 20**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకశిల హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు, వ్యాన్ డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు విద్యార్థులకు తెలిసి ఉండాలని అన్నారు. దానివల్ల వారు వివిధ సందర్భాల్లో బయటకు వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదని, వారికి తల్లిదండ్రులు కూడా వాహనాలను ఇవ్వరాదని అన్నారు. వ్యాను డ్రైవర్లు సరైన నియమ, నిబంధనలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల ఇరు వర్గాల వారు నష్టపోతారని, కుటుంబాలు దిక్కులేనివి అవుతాయని అన్నారు. ఏ మాత్రం రూల్స్ అతిక్రమించి డ్రైవ్ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయటంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యతయుతంగా డ్రైవ్ చేయాలని ఆయన కోరారు.ప్రతి వాహనదారుడు వాహనాన్ని అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనాలను ఓవర్ టేక్ చేసే ముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కార్లు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ను తప్పకుండా ఉపయోగించాలని




ఆయన అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాచారం మండలంలో పరిమళించిన మానవత్వం

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో జనవరి 20**

మాల్ గ్రామపంచాయతీకి చెందిన వాటర్ మెన్ అల్లుడు సిరిపంగి లక్ష్మయ్య అకాల మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ విషాద సమయంలో కుటుంబానికి ఆర్థిక సహాయంగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ తన ఉదారతను చాటుకున్నారు. వారి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం అందించి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, చిన్న యాదయ్య, గుడిగుంట్ల జంగయ్య పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు. సహాయ హస్తం అందించిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఈ పని ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తోంది. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి సానుభూతిని చాటుకోవడం అభినందనీయమని అందరూ కొనియాడుతున్నారు.

ఈ చర్య భవిష్యత్తులో మరెందరికో ప్రేరణగా నిలుస్తుందని ఆశిద్దాం.



# మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**- నేడు 83వ, జయంతి వేడుకలు ఘన నివాళి అర్పించిన ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు.**



**హుస్నాబాద్ జనవరి 20 తెలంగాణ కేసరి ప్రతినిధి.**
హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం నీతి, నిజాయితీ కలిగిన రాజకీయ నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు గడించిన మాజీ కేంద్ర మంత్రి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయని భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు అన్నారు. కోహెడ మండల కేంద్రంలో జైపాల్ రెడ్డి 83వ, జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి కేంద్రం, రాష్ట్రంలో మంత్రిగా పనిచేసి ప్రజలకు ఎనలేని సేవాలందించారని అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చారుకైనా పాత్ర పోషించారని అన్నారు. భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు కి శిష్యునిగా వారి అడుగు జాడల్లో నడుస్తూ ఎమ్మెల్యే ,ఎంపీ, మంత్రి , కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో పనిచేసి మచ్చ లేని నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. వారి జీవితంలో అందరికి ఆదర్శం అని భవిష్యత్ లో జైపాల్ రెడ్డి జయంతి, వర్ధంతి ని అధికారికంగా నిర్వహించాలని, వారు చేసిన సేవలు ప్రభుత్వం గురించి పద్మవీభూషణ్ అవార్డు ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణ పై రౌండ్ టేబుల్ సమావేశం

**విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి**
**250 గజాల ఇంటిస్థలం ఇవ్వాలి**
**త్వరలో విద్యార్థి ఉద్యమకారుల గర్జన సభ**
**ఉస్మానియా యూనివర్సిటీ**
**- తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు**



**తెలంగాణ కేసరి ప్రతిదీ మేడ్‌పల్లి జనవరి 20**
తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల భద్రి ఆధ్వర్యంలో తార్నాకలోని ఉస్మానియా యూనివర్సిటీలో భవిష్యత్ కార్యాచరణ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలువురు విద్యార్థి ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యమం మరువలేని ఘట్టం అని, స్వరాష్ట్రంలో విద్యార్థి ఉద్యమకారులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఉదిమకాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. తెలంగాణ ఉద్యమకాలను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులుఇవ్వాలని , సబ్సిడీ లోన్లు ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. అదే విధంగా భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం త్వరలో ఎమ్మెల్యే, ఎంపీ లకు వినతి పత్రాలు అందజేస్తామని, అన్ని యూనివర్సిటీల్లో పర్యటించి, విద్యార్థి ఉద్యమకారుల గర్జన సభను నిర్వహిస్తామని సమావేశంలో ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మందాల భాస్కర్, రవీందర్ నాయక్, పంతకాల శ్రీనివాస్, సునీల్ శెట్టి, పుదారి హరీష్ గౌడ్, కృష్ణలత, దర్శన్, గడ్డం శ్రీనివాస్, స్వామి గౌడ్ లావణ్య, పర్శురాజ్, ధనలక్ష్మి, ఎస్ ఎన్ ఆర్, పెంచల సతీష్, పుట్ట రంజిత్, వేదాంత మౌర్య, దర్శనం జానూ, కే రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం





**తెలంగాణ కేసరి మందమర్రి జనవరి 20**
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో నుండి వేరు చేసిగుడిపల్లి.లేమూరు.ఎమ్మెల్యేకాలనీ.అప్లికేషన్ చేసి నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలనికోరుతూమందమర్రిమండలంలోని.వెంకటాపూర్గ్రామపంచాయతీలో 2011జనాభా లెక్కల ప్రకారం 2500పై జనాభా కలిగి యున్నది మరియు 10 వార్డులు కలిగి ఉన్నది రెండు బూతులు ఉన్నాయి 89,90 రెండు బూతులలో కలిపి సుమారు 1700 ఓట్లు ఉంటాయి గతంలో ఇక్కడ లేమూరు గుడిపల్లి అనే గ్రామం ఉండేది అది వెంకటాపూర్ గ్రామపంచాయతీలో ఉంటుంది ప్రస్తుతం ఈ లేమూరు గుడిపల్లి ఎమ్మెల్యే కాలనీ కలుపుకొని 05 వార్డులు ఉన్నాయి సుమారు జనాభా 1000 పైన నివసిస్తున్నారు మరియుగుడిపల్లి బూతులో 89 లో 600 పై ఓట్లు కూడా ఉన్నాయి మందమర్రి మండలంలో రెవెన్యూ శివారుగా లేమూరు అతిపెద్ద శివారుగా ఉండడం జరుగుతుంది ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు సుద్దిరిగ్గా కాలంగానివసిస్తూన్నాము
కావున మా యందు దయ తలచి వెంటనే వెంకటాపూర్ గ్రామపంచాయతీలో నుండి వేరు చేసి నూతన ప్రత్యేక గ్రామపంచాయతీగా గుడిపల్లి లేమూరు ఎమ్మెల్యే కాలనీ కలిపి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని చెప్పి గ్రామస్తులందరి తరపున కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గోనె రఘువీర్,వంజరీ వెంకటేష్,గంజి రాజేష్,పెద్ది మల్లేష్ వేల్పుల చిరంజీవి,వేల్పుల సాగర్ కూన స్వామి,పెరుమండ్ల రాజయ్య, మాసు కిరణ్,గోనెసుగుణాకర్రావు,మనుబోతుల రమేష్,మేకల శంకర్,సిద్ధన లక్ష్మణ్,మెరుగు తిరుపతి,సుర్మిల రామకృష్ణ,మేరుగు సాయి రామగిరి మహేందర్ సిద్ధన లక్ష్మణ్,సిద్దెన మల్లేష్ రోక్కుల రాజుమాసు రమేష్ మాస్ భీమేష్,నీరటిస్వామి,సల్లూరి.రమేష్,తదితరులు అందరు కూడా పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

## ప్రణవ్ బాబు

**హుజుర్‌బాద్, తెలంగాణ కేసరి: జనవరి 20**



ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని, ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు జరుగుతాయని అన్నారు.
హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది వరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ తెలంగాణ కేసరి జనవరి 20**



ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలకు తాగునీరు, టెంట్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రజలందరూ హాజరయ్యేందుకు అనువైన చోట సభ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ గ్రామంలో, ఏ సమయంలో, ఎక్కడ గ్రామ సభ నిర్వహిస్తున్నామో ప్రజలకు తెలిసేలా గ్రామంలో టామ్ టామ్ చేయించాలని అన్నారు.
గ్రామాలకు టీములవారీగా అధికారులను నియమించామని అన్నారు. వారంతా ప్రభుత్వం నిర్ణయించిన గ్రామసభ విధి విధానాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్ల కాగితంపై దరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలని, దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ భాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

# మిరుదొడ్డి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తెలంగాణ కేసరి మిరుదొడ్డ్ జనవరి 20**
మిరుదొడ్డి మండలంలో %చీ=జు+టా% నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మల్లుపల్లి 10 లక్షలు .చెప్యాల 10 లక్షలు. అల్వాల 10 లక్ష నిధులతో సోమవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాస్ రెడ్డి సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేని పల్లెలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడంలో ముందుంటానని అన్నారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ముందుండి పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం. అగురం కనక రెడ్డి. మహమ్మద్ హర్షద్. జాంగిర్ మహేష్. నవాజ్ .భూపతి గౌడ్. ఎనుగంటి కిష్టయ్య. రత్నాకర్ రెడ్డి .నాగరాజ్ .రాములు, భూపాల్ గౌడ్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



**తెలంగాణ కేసరి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 20**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ శివాజి నాగర్ లో సిమెంట్ రోడ్డును జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ నిధులనుండి 5 లక్షలు మంజూరు చేసినారు . సోమవారం రోజున 11 డివిజన్ కార్పొరేటర్ లక్ష్మి కృష్ణ గౌడ్ ఆహ్వానం మేరకు మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ సహకారంతో కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వేణు, బస్తీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి వచ్చిన మేయిర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు నాయకులకు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన కృష్ణ గౌడ్

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**హుజుర్‌బాద్, తెలంగాణ కేసరి: జనవరి 20**



పేద, బలహీన వర్గాల ప్రజలందరికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతాయని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన ప్రజలకు అవసరం లేదని హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి అన్నారు. సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలైనా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి మారు పేరని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, రాజపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవుల సురేష్, ఇరెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**హుజుర్‌బాద్, తెలంగాణ కేసరి: జనవరి 20**
హెచ్ఎం రాములు పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం జిల్లా తుక్కగూడా మండలం జెడ్పిఎస్ఎస్ హెచ్ఎం రాములు పైన దాడి చేసిన దుండగులను శిక్షించాలని, ఈ సంఘటనకు ప్రేరేపించిన దోషుల మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయమని, మరోసారి ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులం ఒక్కటై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, ఎస్. చక్రధర్, అల్లి శ్రీనివాస్, కనకం వెంకటస్వామి, డి. సదానందం, ఆర్. భాస్కర్, ఎం. రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు మ్యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ క్యాలెండరు ఆవిష్కరణ

**తెలంగాణ కేసరి వికార్‌బాద్ జిల్లా ప్రతినిధి**
వికారాబాద్ జిల్లా పరిగి టీచర్స్ కాలనీ లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలండర్ ఆవిష్కరణ నిర్వహించారు, ఈ కార్యక్రమం లో డిఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పోలీస్ వ్యవస్థ తో పాటు స్వచ్ఛంద సస్థలు కూడా పాలు పంచుకోవడం చాలా సంతోషం అన్నారు. సమాజం లో జరుగుతున్నా వివిధ సమస్య లను ఇలాంటి సంస్థ ల ద్వారా కొంత నిర్మూలించవాచ్చు అన్నారు. చట్టం ముందు అందరు సమానమే అని చట్టాన్ని ఎవరు చేతులోకి తీస్కోకుండా, పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి తీస్కారావాలి అన్నారు.క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిలుగా ,పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ,పరిగి ఎస్ఐ సంతోష్ గ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగామ వెంకట్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా కమిటీ పిలుపు మేరకు సమయం కేటాయించునందుకు కమిటి సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు



# సర్వే పారదర్శకంగా చేపట్టాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**చొప్పదండ్/కరీంనగర్ తెలంగాణకి కేసరి జనవరి 20**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకితీసుకోవాలన్రు.
రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు.నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు.
ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు.
ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు ఉన్నారు.



## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్



**ఉప్పల్, జనవరి 20 తెలంగాణ కేసరి**

అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జి ప్రేమ్ జీ జూబ్లీహిల్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని శ్రవణ్ కుమార్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ నేమ్ జీ ప్రేమి జి, రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జి. చంద్రయ్య , సౌత్ చైర్మన్ సయ్యద్ ఖాజీం అలీ హాశిమి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, మాజీ అధ్యక్షులు అగిరప్ప, ఆఫ్రిన్, మొహమ్మీత్, రాజేందర్ రెడ్డి, రామ్ గోపగోని ఎస్సీ ఎస్సీ టీం సైబరాబాద్, సర్దార్ సర్వాయి పాపన్న సేన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కన్న కిషోర్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్‌ను కలిసిన వార్ల ఆంజనేయులు



**తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి పట్టణ బీజేపీ సినియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, అయన మాట్లాడుతూ పరిగి ప్రాంతం హైదరాబాద్ నగరానికి కుత వేటు దూరములో ఉన్నప్పటికీ అభివృద్ధి కీ నోచుకోవటం లేదని చర్చించిన అనంతరం గవర్నర్ కు పుష్పగుచం అందచేసి సన్మానం చేయడం జరిగింది.

## ఏబి న్యూస్ క్యాలెండరు ఆవిష్కరణ



**తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా, పరిగి ఉప మండల పోలీస్ అధికారి కార్యాలయంలో డీఎస్పీ ఎన్ శ్రీనివాస్ ABNEWS 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను పరిగి ABNEWS రిపోర్టర్ కృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తలను సేకరించి ప్రసారం చెయ్యడంలో abnews ఛానల్ ముందంజలో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ ABNEWS రిపోర్టర్ కొస్గి కుమార్,రిపోర్టర్ పరిగి అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 రకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 20**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలం ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం మోటకొండూర్ మండలం లో ని మాటూరు గ్రామంలో రైతు భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఇప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు.భూభారతి (ధరణి ) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతి లాల్, ఎంపీడీవో ఇందిరా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**తెలంగాణ కేసరి నిజామాబాద్,ప్రతినిధి జనవరి 20:**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి శకటాలను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటితోపాటు గృహజ్యోతి, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రాధాన్యతను చాటేలా శకటాలను ప్రదర్శించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 22వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూముల తగాదాల్లో

## పోలీసులు జోక్యం చేసుకోవద్దని ప్రజల విజ్ఞప్తి

### రెవెన్యూ అధికారులు భూముల సమస్యలు పరిష్కరించక తలలు పట్టుకుంటున్న ప్రజానీకం

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో జనవరి 20**

నాగర్ కర్నూల్ జిల్లాలో భూముల తగాదాలు పడి పలు కుటుంబాలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నాయి. అలా ఆశ్రయించిన ప్రజలకు పోలీసులు ఇది భూముల విషయం మా పరిది కాదు అని ప్రజలకు నచ్చ చెప్పాల్సిన పోలీసులు జిల్లాలో ఇలాంటి విషయాల్లో కొంతమంది పోలీసు అధికారులు జోక్యం కల్పించుకొని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎందుకంటే ప్రజలకు చెందిన భూముల విషయంలో ధరణి ఫోర్టల్ పుణ్యం వల్ల స్వంత పట్టా కలిగిన యాజమానుల భూములు ధరణి ఫోర్టల్ , కే సి ఆర్ పుణ్యాన భూములు కోల్పోయారు. ఈ విషయాన్ని గ్రహించిన రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూ భారతిని తెస్తామని ప్రకటించారు. ప్రకటించిన విధంగా వచ్చే నెల ఫిబ్రవరి నెలలో భూ భారతిని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 18 న నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భూముల తగాదా విషయం గురించి బాధితులు చెప్పిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన దూరెడ్డి వంశానికి చెందిన కుటుంబ సభ్యులు నలుగురు దాదాపు 70 సంవత్సరాల క్రితం భూమి బాగ పరిష్కారాలు చేసుకున్నారు. ఇటీవల నలుగురి భాగంలో ఒక భాగానికి చెందిన కుటుంబ సభ్యులు భూములను మండల సర్వేయర్ తో కొలతలు చేయించారు. ఆ సర్వేయర్ అవకతవకలకు పాల్పడ్డారు అని బాధితులు ఆరోపిస్తున్నారు . ఆ సర్వేయర్ నివేదిక ప్రకారం మాకు భూమి వస్తది అని కొలతలు చేయించిన వారు భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే బాధితులు అడ్డుకున్నారు. అప్పుడు మా కొలతల ప్రకారం మాకు భూమి వస్తది అని నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. అప్పుడు స్థానిక ఎస్ ఐ అందరిని పిలిపించి ఇది సివిల్ మ్యాటర్ కనుక మీ గ్రామస్థుల సమక్షంలో పరిష్కరించుకోండి అని మంచి సలహా ఇచ్చారు. ఎస్ ఐ మాటలను గౌరవించి శ్రీపురం శ్రీ రంగనాయక దేవస్థానంలో ఈ నెల 18 వ తేదీన పిర్యాదు దారులు మినహా మిగతా కుటుంబ సభ్యులు అందరూ మధ్యాహ్నం రెండు గంటల వరకు అక్కడే వేచి వున్నారు. అప్పుడు నాగర్ కర్నూల్ ఎస్ ఐ, ఏ ఎస్ ఐ లు ఫోన్లు చేసి పి ఎస్ కు రండి అంటే అక్కడికి వెళ్ళిన తర్వాత క్రిమినల్స్ మాదిరిగా అమర్యాదగా అవమాన పరుస్తూ భయభ్రాంతులకు గురిచేసి బాదితులచేత అంగీకార పత్రాన్ని రాయించుకున్నట్లువారు తెలిపారు . ఇది ఎంతవరకు సమంజసం అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. భూముల విషయంలో పోలీసులు ప్రజలకు న్యాయం చేస్తే రెవెన్యూ వ్యవస్థ ఎందుకు అని ప్రజలు వాపోతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మండల సర్వేయర్ మా భూముల కొలతలలో తప్పుడు నివేదిక సమర్పించారు ఆ నివేదిక ప్రకారం మమ్ములను నాగర్ కర్నూల్ ఎస్ ఐ , ఏ ఎస్ ఐ లు వారికి భూమి మీ పొలాల్లో వచ్చింది కనుక మీరు అట్టి భూమిలో వ్యవసాయం చేయకూడదు మీరు బీడు పెట్టండి అని వారి చేత బలవంతంగా అంగీకార పత్రాన్ని బలవంతంగా రాయించారని బాధితులు తెలిపారు. ప్రభుత్వంలో కానీ కోర్టు వ్యవహారాల్లో గాని ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యామ్నాయం రాజ్యాంగం మార్గదర్శకాలను రూపొందించింది. ఒక మండల ప్రభుత్వ సర్వేయర్ కొలతలలో అవినీతికి పాల్పడితే డివిజనల్ సర్వేయర్ కొలతలు చేస్తాడు. ఇతను కూడా అవినీతికి పాల్పడితే జిల్లా సర్వేయర్ కొలతలు చేస్తాడు ఒకవేళ ఇతను కూడా అవినీతికి పాల్పడితే చివరిగా కోర్టు కమిషన్ ద్వారా కొలతలు చేయించి వివాదాల భూములకు కోర్టు పరిష్కారం చూపబడుతుంది. భూములలో ఇంత వ్యవహారం ఉన్న ఒక ఎస్ ఐ, ఏ ఎస్ ఐ ఏకపక్ష నిర్ణయం తీసుకొని మా భూమిలో వరి నాట్లు వేయొద్దని ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని బాధితులు వాపోతున్నారు. ప్రజలకు రక్షణగా వుండాల్సిన పోలీసులు భూముల విషయంలో ఇలాంటి చర్యలు తీసుకోవడం తగదని బాధితులు హితవు పలికారు

## పేద ప్రజలకు అండగా హెూప్ ఫర్ హంగర్ సంస్థ.

### ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకుంటున్న నిర్వాహకులు.
### సంస్థ సేవలకు ప్రశంసలు కురిపిస్తున్న రాజకీయ ప్రముఖులు.



**తెలంగాణ కేసరి కూకట్ పల్లి జనవరి 20**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండా పిజిఆర్ నగర్ లో సోమవారం హెూప్ ఫర్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెట్టి కంసమ్మ అనే నిరుపేద మహిళలకు వీల్ చైర్ అదే విధంగా ఆర్థిక స్తోమత లేని మరో మహిళ మేరీ కి కుట్టుమిషన్ ను సంస్థ వ్యవస్థాపకురాలు అలేఖ్య ఆధ్వర్యంలో వారికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ఆయన చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలను ఇలానే కొనసాగించాలని నిర్వాహకులు కోరారు. పేద ప్రజల కోసం హెూప్ ఫర్ హంగర్ సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని ఇలానే ప్రతి ఒక్కరు వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, షకీల్ మున్నా, వాలి నాగేశ్వరరావు, సూరిబాబు తో పాటు హెూప్ ఫర్ హంగర్ సంస్థ సభ్యులు అలేఖ్య, వెంకటేశ్వరరావు, మల్లీశ్వరి, రవి కిరణ్ ,అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికులకు

# తెల్ల రేషన్ కార్డులు

### -9,10 తేదీలలో ఉపముఖ్యమంత్రి మంచిర్యాలలో పర్యటన
### -ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి 20**

సింగరేణి విశ్రాంత కార్మికుల కు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు. సోమవారం స్మశాన వాటిక పనులను పరిశీలి ంచిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దరఖాస్తు లు పరిశీలించిన పిదప సింగరేణి లో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల ను విద్యా, వైద్యంకు ప్రధాన కేంద్రంగా మారుస్తానని అన్నారు. ఉన్నతమైన విద్య, వైద్యం అందిస్తానని హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు చదువు, వైద్యం కోసం వెళ్ళే పరిస్థితి తీసుకురానని చెప్పారు. ఎన్నికలు తొమ్మిది నెలల ముందు అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆతర్వాత పూర్తిగా ప్రజల్లో మమేకం అవుతానని తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పురోగతి దశలో ఉన్నాయని చెప్పారు. ఐబీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం యుద్ధప్రాతిపదికన జరుగుతోందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఫిష్ పాండ్ మంజూరు కాగా టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. స్మశాన వాటిక నిర్మాణం పనులు చకచకా జరుగుతుండగా శివరాత్రి కి ప్రారంభిస్తామని అన్నారు. గోదావరి ఒడ్డున తీసిన మట్టి స్మశాన వాటికకు వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ఆరోపించినట్లు అమ్ముకోలేదని వివరణ ఇచ్చారు. జాతీయ స్థాయిలోనే ఒకటి, రెండు చోట్ల మినహా ఇలాంటి స్మశాన వాటిక లేదని అన్నారు. నాలుగు ఎకరాల విశాల స్థలంలో ఐదు కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మాణం జరుగుతోందన్నారు. సోలార్ విద్యుత్, 12 రోజుల ఖర్మ ప్రక్రియ అక్కడే ఉండి నిర్వహించడానికి ప్రత్యేక గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. “9, 10 తేదీల్లో ఉప ముఖ్యమంత్రి రాక”9,10 తేదీల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరువురు మంత్రులు మంచిర్యాల కు రానున్నట్లు ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. పురోభివృద్ధి లో ఉన్న అభివృద్ధి పనులను, పట్టణాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. భట్టి, పర్యటన తో అదనపు నిధులు మంజూరు అవుతాయని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, అధికారులు, కాంగ్రెస్ నేతలున్నారు.

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక

మంగళవారం 21 జనవరి 2025

# ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి





**– డిఎంహెచ్వో డాక్టర్ పల్వాన్ కుమార్**

**తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట జనవరి 20**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.పల్వాన్ కుమార్ జిల్లా లోని కోహెడ పరిధి లోని సముద్రాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,గట్ల మల్యాల , రాజగోపాల్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా, ముందుగా కోహెడ ప్రాథమిక ఆరోగ్య పరిధి లోని సముద్రాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును పరిశీలించారు, అనంతరం బిల్డింగ్ మరమతులకు సంబంధించి ఏఈ తో మాట్లాడి మర్మతులను తొందరగా చేపట్టాలని సూచించారు, అక్కడి నుండి కొత్తగా నిర్మాణం అవుతున్న గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను, పరిసరాలను పరిశీలించారు, అనంతరం కాంట్రాక్టరు తో మాట్లాడుతూ రూములకు కావలసిన ఫర్నిచర్ గురించి చర్చించడం జరిగింది, మిగిలిన పనులు తొందరగా పూర్తి చేయాలని తొందరలో ప్రారంభోత్సవం జరగబోతున్నట్లు తెలిపారు, అక్కడినుండి గట్లమల్యా , రాజగోపాల్ పేట ప్రాథమిక

ఆరోగ్య కేంద్రం లో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును , ఉద్యోగుల హాజరు పట్టికను ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పనితీరును ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అక్కడే వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్ తో మాట్లాడుతూ,వారి ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకొని తగు సూచనలు చేశారు, తల్లి బిడ్డల సంక్షేమ కార్యక్రమాల పనితీరును మెరుగుపరచు కోవాలని, వ్యాధిని రేఖ టీకాలు 100% పిల్లలకు అందించాలని, రక్త పరీక్షలు సేకరించి టీ హబుకు పంపించాలని, వాతావరణ మార్పుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజల్లో కీటక జనిత వ్యాధుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల పైన అవగాహన కల్పించాలని, చలి తీవ్రత ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని, సమయపాలన పాటించాలని పాటించని వారి పై తగిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రేవతి డాక్టర్ నారాయణరావు వైద్యాధికారులు సరిత , నిమ్రా, శబ్ద ప్రకాష్ సిహెచ్ఓ సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

# ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం





**తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

11 అంశాలతో కూడిన ఏజెండాను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులుతెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్గా ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం గౌరవ స్పీకర్ ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కొత్తగా రూ.60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వికారా బాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. సోమవారం చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో చివరి సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన ఏజెండాను కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. అందుకు చైర్ పర్సన్ కౌన్సిల్ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిల్ సమావేశం అనంతరం చైర్ పర్సన్ గారు తన చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్కి సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేయడంలో భాగంగా రూ.60 కోట్ల %ఖఖీ×ణజ% నిధులు మంజూరు అయ్యాయి. వాటి శిలాఫలకాలను స్పీకర్ చేతుల మీదనే త్వరలోనే వేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వికారాబాద్ పట్టణ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల %ణాఖీ% నిధులు కూడా త్వరలోనే మంజూరు కానున్నాయని చైర్ పర్సన్ గారు వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచి పోయిన అశోక్ యాదవ్

**- చిన్నతనంలోనే రోడ్డు ప్రమాదంలో మృతి**



**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20:**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సోమనబోయిన పర్వతాలు యాదవ్ చిన్న కుమారుడు అశోక్ యాదవ్ (32) గత వారం రోజుల క్రితం సంక్రాంతి పండుగకు ముందు రోజు హైదరాబాదులో రోడ్డు ప్రమాదం జరిగి తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం వల్ల మెదడుకు గాయం కావడంతో వైద్యులు పరీక్ష చేయాలని చెప్పి శనివారం తెల్లవారుజామున రెండు గంటలకు చికిత్స చేయడంతో బ్రతుకుతాడని కుటుంబ సభ్యులు ఎంతో ఆశతో ఎదురు చూడగా కొన్ని గంటలకే మృత్యువాత వినడంతో తన భార్య ఇద్దరు చిన్నారులతో సహా అందరూ శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా గ్రామంలోని తన చిన్ననాటి మిత్రులు, బంధువులు అతని మరణ వార్త విని శోకసముద్రంలో మునిగిపోయారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పీజీ. ఎల్.ఎల్.బి. ఐదవ సెమిస్టర్. రెగ్యులర్ పరీక్షలు ప్రారంభం

**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో న్యాయ కళాశాలలో సోమవారం నుండి ఎల్.ఎల్.బి. ఐదవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు ఆచార్య గంట చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షలను వైస్ ఛాన్సర్ ఆచార్య టీ.యాదగిరి రావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని,ఈ పరీక్షలకు 28 మంది విద్యార్థులకు 26 మంది విద్యార్థులు హాజరయ్యారని,(02) ఇద్దరు విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## లిక్కర్ మీద ఉన్న ఇష్టం కవితకు

# పసుపు రైతుల మీద లేదు

**పసుపు రైతుల కోసం సుతిలి, దబ్బనం కూడా కవిత ఇయ్యలే**

**ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడం హాస్యాస్పదం**

**కవితపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి**



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ మీద ఉన్న ఇష్టం పసుపు రైతుల మీద లేదని,నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి అన్నారు.సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పసుపు రైతుల కోసం అలుపెరుగని పోరాటం చేశానన్న కవిత మాట్లాడిన మాటలు వింటుంటే ప్రజలు, పాత్రికేయులే కాకుండా టిఆర్ఎస్ నాయకులు సైతం నవ్వుకుంటున్నారన్నారు. ఆమె తీహార్ జైలుకు సైతం పసుపు బోర్డు సాధన కొరకే వెళ్లినట్టు చెప్పుకుందన్నారు.కవిత త్రిముఖ వ్యూహం గురించి మాట్లాడుతుందని,వాళ్ల కుటుంబ త్రిముఖ వ్యూహం ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు.ఆస్తులు కూడబెట్టడం,ప్రజలను హింసించడం, ప్రతిపక్షాలని బెదిరించడం,ఇవే వారి అసలు త్రిముఖ వ్యూహాలన్నారు.ప్రతీ మూడేళ్లకోసారి పసుపు ధర పెరుగుతుందని,అందులో ఎంపీ అర్వింద్ గొప్పతనం ఏమీ లేదని కవిత అన్నారని, మరి కవిత ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు పసుపు ధర ఎందుకు పెరగలేదన్నారు. కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పసుపు రైతుల కొరకు వేల్పూర్ లో స్పైసెస్ పార్క్ కొరకు 42 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినపుడు, కనీసం ఒక వ్యవసాయాధార పరిశ్రమని కూడా ఎందుకు తేలేకపోయారని ప్రశ్నించారు. కేవలం మీ కమీషన్లకు భయబడే పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారన్నారు.ప్రపంచానికి యోగా నేర్పిన రాందేవ్ బాబాని కూడా భయపెట్టిన చరిత్ర కవితదన్నారు. పసుపు శుద్ధి కర్మాగారాలు పెట్టాలంటే, అక్కడున్న అప్పటి ఎంపీ కవిత కి ఆత్మశుద్ధి కావాలని రాందేవ్ బాబా తన శిష్యులతో అన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పసుపు రైతుల గురించి పలువురిని కలిశానని కవిత గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ పసుపు బోర్డు ని సాధించిన తమ నాయకుడు ఏనాడు కూడా తన గొప్పదనం అని పేర్కొనలేదని అన్నారు. పసుపు రైతుల కొరకు కవిత కనీసం సుతిలి, దబ్బనం కూడా ఇవ్వలేదని, కానీ తమ నాయకుడు మాత్రం వందల సంఖ్యలో బాయిలర్లు, పాలిషర్లు, వేల సంఖ్యలో టార్పాలిన్ షీట్లు అందించారన్నారు. తాను పోరాటం చేస్తున్నప్పుడు అరవింద్ కు రాజకీయాలు కూడా తెలియవని కవిత అంటున్నారని, ఆమె తండ్రి కేసీఆర్ కి రాజకీయ జీవితం ఇచ్చిన డి శ్రీనివాస్ కుమారుడైన అరవింద్ కు రాజకీయాలు తెలియవా అని ప్రశ్నించారు. ప్రోటోకాల్ గురించి కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని, 10 సంవత్సరాల టి(బి)ఆర్ఎస్ నాయకులు ఏనాడైనా ప్రోటోకాల్ పాటించారా? అని అంటూనే,ప్రధాని మోడీ గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మీ తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ప్రవళిక, మెట్టు విజయ్, సుక్క మధు , సుధీర్, ఇందిరా, వనిత, బైకాన్ సుధా, సుమిత్ర, ఆకుల హేమలత, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ముజ్మిల్ కుటుంబానికి

# రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం

**చెక్కును అందజేసిన మేయర్ విజయలక్ష్మి.**





**తెలంగాణ కేసరి జనవరి 20**

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో గత నెలలో ఫతేనగర్ నాలాలో కొట్టుకొని పోయి మృతి చెందిన షేక్ ముజ్మిల్ కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. దీనిలో భాగంగా సోమవారం వారి తల్లిదండ్రులకు రెండు లక్షల రూపాయల చెక్కును హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి తన కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి షేక్ హుస్సేన్, హలీం బేగం కు అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత అధికారులతో మాట్లాడి ఆర్థిక సహాయానికి ప్రత్యేక శ్రద్ధ చూపించిన బండి రమేష్ కు హుస్సేన్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య అయాజ్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి





**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20:**

సంస్థాన్ నారాయణపురం మండలంలో మంగళవారం జనవరి 21నుండి 24 వరకు జరిగే గ్రామసభల ద్వారా స్వీకరించే దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పేద ప్రజలకు,లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, మండల సెక్రెటరీ దుబ్బాక భాస్కర్, సహాయ సెక్రటరీలు చిలువేరు అంజయ్య, పుట్ట శంకరయ్య, వీరమల యాదయ్య, యువజన సంఘం నాయకుడు కొండూరు వెంకటేష్, నారాయణపురం శాఖ సహాయ సెక్రటరీ పల్లె మల్లారెడ్డి, గడ్డం యాదగిరి, చిలువేరు పెంటయ్య, చింతకింది ముత్యాలు,ఎమ్మార్పీఎస్ నాయకుడు వలిగొండ యాదయ్య, తదితరులు,పాల్గొన్నారు.

## గొల్ల స్వామి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన హనుమాన్ యూత్ సభ్యులు,,,



**తెలంగాణ కేసరి మిరుదొడ్డి జనవరి 20,,**

మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన గొల్ల స్వామి కుటుంబ సభ్యులకు మిరుదొడ్డి హనుమాన్ యూత్ సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పసులకాడి తిరుపతి. అయ్యోరి లింగం. ఆకుల ఆకాష్. ఆకుల చింటూ. ఎండి నజీర్. ఇతరులు పాల్గొన్నారు

## తెలంగాణ యూనివర్సిటీ డైరీని ఆవిష్కరించిన వైస్ ఛాన్సర్ ఆచార్య టి యాదగిరి రావు



**తెలంగాణ కేసరి నిజామాబాద్ ప్రతినిధి జనవరి 20:**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో సోమవారం వైస్ ఛాన్సర్ చాంబర్లో తెలంగాణ వర్సిటీ డైరీ ని వైస్ –ఛాన్సర్ టి యాదగిరి రావు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ డైరీలో విశ్వవిద్యాలయంకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, విద్యా కార్యక్రమాలు ఇతర ఉపయోగకరమైన వివరాలు ఉన్నాయన్నారు. ఇది కేవలం ఒక డైరీ మాత్రమే కాదని ఇది మన సమిష్టి కృషిని , మన ప్రగతిని మన నిరంతర శ్రమను ప్రతిఫలించే ప్రతీక అన్నారు.ఈ క్యాలెండర్ సంవత్సరంలో టీచింగ్ నాన్ టీచింగ్ సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని తెలియజేశారు.ఈ డైరీ ని అద్భుతంగా రూపొందించడంలో విశేష కృషి చేసిన పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి ని అభినందించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి , ఆడిట్ సెల్ డైరెక్టర్ గంట చంద్రశేఖర్ ,కంట్రోలర్ ఆచార్య ఎం అరుణ, యూజీసీ కోఆర్డినేటర్ , డీన్లు ఆచార్య లావణ్య , ఆచార్య అపర్ణ, ఆచార్య రాంబాబు, ఆచార్య సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరగలేదు

- వినోద్ రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం.. - గోదాం అమ్మిన డబ్బుల లెక్కలు పక్కాగా ఉన్నాయి..

- అంకాపూర్ ఇమేజ్ ను దెబ్బతీయడానికే ఆరోపణలు..

-%జ%గ్రామ మహాజనసభలో లెక్కలు చూయించిన మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి..



తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 20:౦ అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.30 లక్షలు అక్రమాలు జరిగినట్లు కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని రుజువయ్యాయి. ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అధ్యక్షతన సోమవారం మహాజనసభ జరిగింది. గ్రామానికి చెందిన వినోద్ రెడ్డి అనే వ్యక్తి సొసైటీలో రూ. 30 లక్షల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో మహాజన సభ నిర్వహించి గ్రామంలో పాత గోదాంను గతంలోని డిసిఓ సింహాచలం అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి రూ. 30 లక్షలకు విక్రయించినట్లు తెలిపారు. ఈ 30 లక్షలలో 21 లక్షలు మార్క్ ఫెడ్ కు చెల్లించినట్లు వివరించారు. మిగతా 11 లక్షలు రుణం తీసుకొని సొసైటీ భవనం నిర్మించినందున ఋణం చెల్లించామన్నారు. లక్ష రూపాయలు రెనివేషన్ కు ఉపయోగించినట్లు లెక్కలు చెప్పారు. గ్రామ కార్యదర్శి శ్యామ్ చెప్పిన లెక్కలను మహాజన సభలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రూ. 30 లక్షల లెక్కలు పక్కాగా ఉన్నాయని ఎలాంటి అక్రమాలు జరగలేదని కావాలని కొందరు దురుద్దేశంతో రాజకీయ ఒత్తిడితో ఆరోపణలు చేశారని గ్రామస్తులు చెప్పారు. అంకాపూర్ గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి వినోద్ రెడ్డిని పావుగా ఉపయోగించుకొని ఆరోపణలు చేశారని చెప్పారు. మానిటరింగ్, క్లస్టర్ అధికారి స్వప్న మాట్లాడుతూ అంకాపూర్ సొసైటీలో అక్రమాలు జరిగినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై విచారణ జరపగా పాత గోదాం విక్రయించగా వచ్చిన రూ. 30 లక్షలు మార్క్ ఫెడ్ కు, భవన నిర్మాణానికి రుణం చెల్లించినట్లు లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఓచర్లు, రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి డిసిఒకు నివేదిక అందజేస్తున్నారు. కొందరు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, వాస్తవాలు లేవన్నారు. డిసిఒ అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి గోదామును విక్రయించడం జరిగిందని ఎక్కడ అక్రమాలు జరగలేదన్నారు. ఈ మహాజన సమావేశంలో ఆడిటర్ రవీందర్ సింగ్, మాజీ సర్పంచ్ కిషోర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ లు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎంసి గంగారెడ్డి, సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామ ఇమేజ్, వ్యక్తిగతంగా దెబ్బతీయడానికే ఆరోపణలు..అంకాపూర్ సొసైటీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని మహాజన సభలో చూయించిన లెక్కలతో స్పష్టం అయిందని మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలు చేయడానికి కుట్ర పన్ని అవకతవకలు జరిగాయని ఆరోపిస్తే ప్రజల సమక్షంలో వాస్తవాలు తెలిశాయన్నారు. సొసైటీలో అక్రమాలు జరిగాయని చెప్పగానే సోమవారం లెక్కలు చూపిస్తానని చెప్పిన కావాలని అంకాపూర్ ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గా, మరోవైపు జాతీయస్థాయి ఇఫ్కో డైరెక్టర్ గా కొనసాగుతూ వివిధ పనులపై తరచూ ఢిల్లీకి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర చైర్మన్ గా అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నందున రెండు నెలలు సమావేశం ఆలస్యమైందన్నారు. ఈ విషయాన్ని అందరూ సభ్యులు, రైతులు అర్థం చేసుకున్న కొందరు కావాలని దురుద్దేశంతో రాజకీయంగా వాడుకోవాలని తన ఇమేజ్ ను దెబ్బతీయడాన్ని గ్రామస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. మరోమారు తప్పుడు ఆరోపణలు చేసి గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి యత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## దుబ్బాక నియోజకవర్గంలో సీసీ రోడు లేని పల్లెలుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ కేసరి తొగుట జనవరి 20 తొగుట మండలంలోని పలు వివిధ గ్రామాలలో చందాపూర్ 10 లక్షలు ,ఎల్లారెడ్డిపేట 10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లి 15 లక్షలు,బందారుపల్లి 10 లక్షలు, ఘనపూర్ 10 లక్షలు, జెప్తిలింగారెడ్డిపల్లి 12 లక్షలు మొత్తం 67 లక్షల ఎస్ ఆర్ జి ఎస్ నిధులతో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజవర్గంలోని సీసీ రోడ్డు లేని పల్లెలుగా తీర్చి దిదడమే లక్ష్యం అని తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామస్తులు పాల్గొన్నారు....

## వెంకట్రావు పేటలో బుధవారం రోజున గ్రామసభ



తెలంగాణ కేసరి తొగుట జనవరి 20 జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వెంకట్రావుపేట గ్రామంలో ఈ నెల 22 వ తేదీ బుధవారం నాడు ఉదయం 8.30 గంటలకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించబడును.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితాను గ్రామ సభలో ఆమోదించి జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు పంపించబడును. కావున గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, అధికారులు,అనధికారులు పాల్గొని ఇట్టి గ్రామసభను విజయవంతం చేయగలరని గ్రామ పంచాయతీ కార్యదర్శి %ా%.రవీందర్ తెలిపారు.

## కూకట్ పల్లిలో క్రిస్టియన్ మైనారిటీ కార్యాలయ ప్రారంభం

### ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ నేతలు



తెలంగాణ కేసరి జనవరి 20 కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నియోజకవర్గ క్రిస్టి యన్ మైనారిటీ కార్యాల యాన్ని కూకట్ పల్లి నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ క్రిష్టఫర్ ను సతీష్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్ లో క్రిస్టియన్ కమిటీలను నియమించి కాంగ్రెస్ పార్టీకి క్రిస్టియన్ మైనారిటీలు వారధిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హౌసిటోఫర్, జాన్,ఫణీంద్ర కుమార్, కేపీ.హెచ్.బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అర్ ఏ పాల్, మయూరి, పొడుగు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకమైన గ్రామ సభలను

# సద్వినియోగం చేసుకోవాలి

### డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ



తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం ప్రతినిధి జనవరి 20: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాలను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు కొత్త రేషన్ కార్డులో పేర్లు రానివాళ్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వం మంత్రులు పదేపదే చెప్పుచున్నారని ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గ్రామ సభల ద్వారా ఈ నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. .దీన్ని ప్రజలు గమనించి అర్థము చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరెనెదది. సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల లిస్టులో పేర్లు రానివారు ఈ నాలుగు గ్యారెంటీలకు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ప్రజలు రైతులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా మీకు తెలియపరుస్తున్నాము. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి గ్యారెంటీ పథకాలను పొందే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి బాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వద్యా జగ్గా, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, మాజీ సర్పంచ్ సరిపల్లి సత్యనారాయణ, ఈద శంకరయ్య, రేవనపల్లి బిక్షపతి, వద్య రాజు, మహేశ్వరం విగ్నేశ్వర్, ఉప్పల రాజయ్య, రాసమల్ల గాలయ్య, మె%ి%గ యాదయ్య, ఎండి ముత్తుజ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపల్ ను అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే



తెలంగాణ కేసరి వికారాబాద్ జిల్లా ప్రతినిధి సోమవారం పరిగి మున్సిపల్‌లో ఏర్పడిన చివరి సర్వసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన పరిగి మున్సిపాలిటీకి ఐదు సంవత్సరాల నుంచి పాలన అందించిన చైర్మన్ లకు మరియు కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ తమ సేవలు ప్రజా శ్రేయస్సు కోసం భవిష్యత్తులో కూడా ఉండాలని తెలియజేశారు.పరిగి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అని తెలిపారు.

## రూ. లక్ష చెక్కును అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 20: ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో గల గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో నిర్భయ సేవింగ్ ఖాతా నున్న కొత్త నాగరాజు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన సతీమణి ముళ్ళీ గంగా జమునకు రూ. లక్ష చెక్కును మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సాయిబాబా గౌడ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఖాతాదారులకు బీమా సౌకర్యం ఉండడం వలన ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఆసరా ఉంటుందన్నారు. 24 గంటలు ఏటీఎం అందుబాటులో ఉంటుందన్నారు. బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో, ఆఫ్ సేవల ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందని, ఖాతాలు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులతో మాట్లాడి కమ్యూనిటీ హాల్, పార్కు అభివృద్ధికి కృషి చేస్తా: మల్కాజిగిరి ఎం.పి ఈటల రాజేందర్

మల్లాపూర్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పర్యటించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



ఉప్పల్, జనవరి 20 తెలంగాణ కేసరి ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐ ఐ సి కి చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ని కలవగా ఆయన సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల తో మాట్లాడి స్థలం లో కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నాయకులు భాస్కర్, లక్ష్మీ నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



తెలంగాణ కేసరి మంచిర్యాల జనవరి 20 ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం కృష్ణకాలనీకి చెందిన దొంతుల మొండయ్య తాను రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరుచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణం 3వ జోన్ పాలచెట్టు ఏరియాకు చెందిన బొంకూరి మల్లిక తన కుటుంబం 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, రెండు పడకల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తుఅందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కె. లక్ష్మణ్, ఇతరులు తమ దరఖాస్తులో బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 24 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించడం జరిగిందని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు తమ దరఖాస్తులో ప్రభుత్వం నూతనంగా మండలాలు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా చంద్రవెల్లి గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పోలు మౌనిక తనకు నూతన రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామంలో 5 వేల జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం నూతన మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం రసూల్పల్లికి చెందిన కుమ్మరి ప్రశాంత్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో తన భూమి, ఇల్లుతో సహా ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ నష్టపరిహారం లెక్కించారని, ఇంటి నివాస స్థలంగా పరిగణించి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పల్లంగూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి తమ కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీకి చెందిన బైరి కిరణ్‌కుమార్ తాను కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని ఉంచి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, ఇట్టి స్థలానికి వారికి పట్టా మంజూరు ప్రక్రియ నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ఈ. సుమలత తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని, నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీకి చెందిన నాగుల అంజయ్య తాను పంట సాగులో అన్ని ప్రమాణాలను పూర్తిగా పాటించానని, తనకు పంటల మినహాయింపు వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## బీజేపీ పటిష్టతకు శాయశక్తులా కృషి చేస్తా

### -ఆదిత్య, నేరేడ్‌మెట్ డివిజన్ నూతన అధ్యక్షుడు



మల్కాజిగిరి, జనవరి 20, (తెలంగాణకేసరి): బిజెపి మరింత పటిష్టతకు తన శాయశక్తులా కృషి చేస్తానని నేరేడ్ మెట్ 136 డివిజన్ నూతన అధ్యక్షుడు ఆదిత్య అన్నారు. సోమవారం నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి నేతృత్వంలో డిఫెన్స్ కాలనీ లోని పార్టీ ఆఫీస్ లో డివిజన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆదిత్యను నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ నూతన అధ్యక్షుడు ఆదిత్యను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆదిత్య మాట్లాడుతూ.. తనను డివిజన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కార్పొరేటర్ కు, నాయకులకు ధన్యవా దాలు తెలిపారు. అందరి సలహాలు, సూచనల తో ముందుకు వెళతానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తు ప్రణాళికలు, సాధించాల్సిన లక్ష్యాలను నాయకులు చర్చించారు. నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన అధ్యక్షుడు ఆదిత్యకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నేరేడ్‌మెట్, యాప్రాల్‌లో బీజేపీని తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ,గోపు రమణారెడ్డి,ప్రసన్న, సత్యనారా యణ, పంకజ్ శ్రీనివాసన్, రాజిరెడ్డి,శ్యామ్, ఆకారం సాయి, అల్బర్ట్, రాధా కృష్ణ, సురేష్, గ్రీజ, సుమలత, మహిళా నాయకులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**
**అర్హులెవరు ఆందోళన పడవద్దు**
**సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ, వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం కార్యక్రమం



హైదరాబాద్ - తెలంగాణ కేసరి ప్రతినిధి

తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం కార్యక్రమం ఈరోజు ఓం కన్వెన్షన్ హాల్,నార్సింగి, హైదరాబాదులో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి త్రిపుర రాష్ట్ర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనారెడ్డి గారు హాజరైనారు ఈ సంక్రాంతి సమ్మేళనంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత గుజ్జుల రాజ్ కుమార్ గారిని త్రిపుర గవర్నర్ గారు అభినందించారు .సామాజిక సేవలో మీరు చేస్తున్న కృషి మరియు అంతర్జాతీయ స్థాయిలలో పలు సదస్సులలో భారతదేశం నుండి ప్రతినిధిగా పాల్గొని భారత ఖ్యాతిని ఖండంతరాల్లో చాటుతున్నందుకు సంతోషించారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు పొందినందుకు త్రిపుర గవర్నర్ గారు అభినందించారు. భవిష్యత్తులో ఎన్నో అవార్డులను పొందాలని కోరారు.

## సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రోట్రాక్ట్ నిర్వహణ బాధ్యతలు



తెలంగాణ కేసరి ప్రతినిధి (మేడ్చల్) హైదరాబాద్

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రోట్రాక్ట్ నిర్వ హణ బాధ్యతలు అప్పగిం చడం రోట్రాక్ట్ క్లబ్ గతంలో ఆర్టిఆర్ ప్రెసిడెంట్ కోటా సందీప్ నుండి ఆర్టిఆర్ సందీప్ కాకు ప్రెసిడెంట్ బాధ్యతలు ఇవ్వడం జరిగిందని డిఆర్ఆర్ పిహెచ్ఎఫ్ ఆర్ టి ఎన్ ఆర్ టి ఆర్ వినీల సిద్ధినేని చీఫ్ గెస్ట్ గా పాల్గొని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 24 లో పాల్గొన్న కార్యక్రమాల గురించి వివరిస్తూ 48 కార్యక్రమాల ద్వారా 1758 మందికి వివిధ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందారని తెలిపారు ఈ బాధ్యతలను ఇస్తూ వారి వారి బాధ్యతలను గుర్తుకు చేశారు 2025 లో ఇంకా మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ టి వి రెడ్డి గారు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీలత గారు, డైరెక్టర్స్ సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి, పి ఆర్ ఓ రవి సుధాకర్ గారు,రోట్రాక్ట్ డిస్టిక్ 3150 నుండి ప్రెసిడెంట్, సెక్రటరీస్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం



హైదరాబాద్ - తెలంగాణ కేసరి ప్రతినిధి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శ్రీగాయత్రి సేవా సమితి ప్రధాన కార్యదర్శి హరి శ్రీనివాస్, సభ్యులు చంద్రశేఖర్,ప్రణీత్ లు శాలువాతో సత్కరించారు.శ్రీగాయత్రి సేవా సమితి,శ్రీజ నార్ధనా నంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ల ఆధ్వర్యాన ఖమ్మం బైపాస్ రోడ్డులో నెలకొన్న శ్రీసీతారామా ంజనేయస్వామి వారి దేవస్థానంలో గత ఏడాది అక్టోబర్ 23నుంచి 27వతేదీ వరకు 24వ వేద విద్వన్మహాసభలు జరిగాయి.ఇందుకు సంబంధించిన జ్ఞాపికను వారు ఎంపీ రవిచంద్రకు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీగాయత్రి సేవా సమితి ప్రచురించిన నూతన సంవత్సర కేలండర్ -2025ను ఎంపీ వద్దిరాజు ఆవిష్కరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్**



తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 20

ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మట్యేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యా%శీ%గురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొణిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా

**వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**
**నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను**
**ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు**
**శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన**



తెలంగాణ కేసరి కొత్తగూడెం జనవరి 20

కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరం గా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నా మని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాట పై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్త యిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేం దుకు అధికారులు నిత్యం పర్యవేక్షించా లని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవి కుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మ రాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటిమోహన్ పాల్గొన్నారు.



TELANGANA KESARI: Printer, Publisher and Owned by KESARI VENKATESHWAR RAO, Published from: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: KESARI VENKATESHWAR RAO,RNI NO: APTEL/2009/29307 Call: 7989127901. telangankesari1997@gmail.com

తెలంగాణ కేసరి

మంగళవారం 21 జనవరి 2025

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం

**జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలు**




**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో జనవరి 20**

ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్లు, ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చెబట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు అమలు ను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో సిద్ధంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, ప్రభుత్వ శాఖల, శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్ , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నాం

# కార్యకర్తలే నాకు ఆత్మీయులు వారే పార్టీకి బలం - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జనవరి 20**

సోమవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంభందించి తెల్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ మాట్లాడుతూఈ రోజు మీ వల్లనే నేను ఇక్కడ మీ ముందు ఎమ్మెల్యే గా ఉన్నానని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేసి నా గెలుపునకు కృషి చేశారని 30 సంవత్సరాల తర్వాత ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది మీ వల్లనే అని అన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన, ఎన్ని కేసులు పెట్టిన మీరు మొక్కవొని విశ్వాసంతో పార్టీ గెలుపునకు కృషి చేశారని అలాంటి కార్యకర్తల సంక్షేమం, వారి బాగోగుల కోసం, వారి కుటుంబ బాగోగుల కోసం నేను ఎల్లవేళలా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఏ అర్ధరాత్రి అయిన సరే కార్యకర్త ఆపదలో ఉన్నాడంటే వారి కోసం నేను అందుబాటులో వుంటాను, ఇక మీదట కూడా ఉంటానని అలాగే ప్రతి ఒక్క కార్యకర్త కూడా మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వారికి అర్థం అయ్యే విధంగా చెప్పాలని కోరారు.ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తున్నారని

ముందు ముందు స్థానిక సంస్థల ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ కూడా గ్రామాలలో సమన్వయంతో పని చేసి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి ఈ సారి కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేసి మల్ల ఒక సారి కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో చూపాలని వారిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు ఆర్టీఏ జిల్లా మెంబర్ గోపాల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెల్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా కందనూలు నిరంజన్ నియామకం

## ప్రభుత్వ వికలాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా - కందనూలు నిరంజన్

**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో జనవరి 20**

నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘంలో ప్రధాన కార్యదర్శి పనిచేస్తున్న కందనూలు నిరంజన్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వికలాంగుల విభాగం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించారు. ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆయన వికలాంగుల సంఘంలో 18 సంవత్సరాల నుంచి వివిధ హెూదాలో పనిచేస్తున్నారు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వికలాంగ ఉద్యోగుల హక్కుల కోసం క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు ఈ సందర్భంగా వికలాంగుల జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన కందనూలు నిరంజన్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్త్రీ, శిశు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నాకు రెండవసారి అవకాశం కల్పించినందుకు మరింత బాధ్యతతో పనిచేసి వికలాంగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని కందనూలు నిరంజన్ చెప్పారు ఆయన నియమకం పట్ల జిల్లా ప్రభుత్వ వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికుమార్, సంఘం గౌరవ సలహాదారులు కురుమయ్య, శ్రీకర్ రెడ్డి ఉపాధ్యక్షులు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, కార్యదర్శి మురళి, కోశాధికారి ప్రదీప్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, కోటయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు



# తొగుట మండలంలోని ఆరు గ్రామాలకు 67 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**తెలంగాణ కేసరి తొగుట జనవరి 20**

దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం తొగుట మండలంలోని ఆరు గ్రామాలలో 67 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చందాపూర్ గ్రామానికి 10 లక్షలు, ఎల్లారెడ్డిపేటకు 10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లికి 15 లక్షలు, బందారుపల్లికి 10 లక్షలు, ఘనపూర్ కు 10 లక్షలు, జెప్తిలింగారెడ్డిపల్లి కి 12 లక్షలు నిధులతో పనులు ప్రారంభించామని, నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తానని, పల్లెలలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం పని చేస్తానని తెలిపారు. గత పదేళ్ల కాలంలో దుబ్బాక నియోజకవరాన్ని పూర్తిగా వెనుకబాటుకు గిరిచేశారని, దుబ్బాక కు వచ్చే నిధులన్నిటిని సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల కు తరలించి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో నే దుబ్బాక నియోజకవర్గానికి సుమారు 40 కోట్ల నిధులు మంజూరు చేయించుకొని దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ల సహకారంతో రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేశామని ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, చిలివేరి రాం రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలమల్లు, గంటా రవీందర్, యెన్నం భూపాల్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్, చందా సత్తయ్య. కుంభం బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగాల కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలి

**తెలంగాణ కేసరి దమ్మపేట జనవరి 20**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, ఆమర్లపూడి రాము డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం, దమ్మపేట గ్రామంలోశివారులోగల ,మల్లారంలో నిలిపివేసిన డబల్ బెడ్ రూమ్లలో నిరుపేద కుటుంబాలు డేరాలు వేసుకుని గత 15 రోజులుగా నివాసం ఉంటున్నారు. వాటి మీద రెవెన్యూ వారు ఖాళీ చేయించాలని పోలీసు వారి సహకారంతో ఖాళీ చేయించారని వారికి ఇండ్లే నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమరులపూడి రాము పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ ఉండటానికి నీడలేని నిరుపేదలు ప్రభుత్వ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న వారిని అదంతరంగా రెవెన్యూ, పోలీస్ అధికారులు కాళీ చేయించారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తెస్తామని న్యాయం చేస్తామని చెబుతూ ప్రభుత్వ అధికారుల చేత ఎలాంటి దుర్మార్గాలు చేయించడం సరైనది కాదని అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి వారం కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఇవ్వాలని, 12 వేల రూపాయల జీవన భృతి అందరికీ ఇవ్వాలని అమలు చేస్తామని చెబుతున్నప్పటికిని ప్రభుత్వ యంత్రాంగం రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగిపోకుండా ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ కి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వివిధ రాజకీయ పార్టీలు అధికార పార్టీలలో ఉన్నటువంటి వారు మాకు మంత్రి అండ ఉన్నది ఎమ్మెల్యే అండ ఉన్నది అని చెప్పి వాళ్ళ పేర్లు చెప్పుకుంటూ, భూములను కబ్జా చేస్తున్నారు అట్లాంటి భూములను వెలికి తీసి ప్రధానంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుపేదలు ఎవరైతే ఉన్నారో పార్టీలకు అతీతంగా ఆ స్థలాలు పంచాలని అనంతరం మార్కెట్ యార్డ్ నుండి ప్రదర్శనగా తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించటం జరిగింది అనంతరం డిమాండ్స్ తో కూడిన మెమోరాండం డిప్యూటీ తాసిల్దార్ వాణి కి ఇవ్వడం జరిగింది. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే చెబుతుందో ఈ నెల 20వ తారీకు నుంచి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబుతుంది ఆ 6 గ్యారంటీలు అమలు చేయాలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ పండూరి వీరబాబు, వగ్గేల ప్రసాద్,రక్కోల అనిల్ కుమార్, జుంజునూరి నాగరాజు జుంజునురి ముక్తేశ్వరి, దాసరి సుజాత, జగదీష్ నాగరాజు, టి నాగవల్లి, గంగాధర నాగమణి, జగదీష్, ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ కేసరి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జనవరి 20**

తెలంగాణ కేసరి తెలుగు దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండరు ను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలంగాణ కేసరి దినపత్రిక నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో మన్నె శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సోమవారం ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి మాట్లాడుతూ సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయం అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తూ సమాజానికి విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మన్నె శ్రీనివాస్ రెడ్డి కన్నారెడ్డి విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతాంగానికి పెద్దపీట - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జనవరి 20**

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలో మండలానికి సంభందించిన 21 మంది రైతులకు ప్రభుత్వ సబ్సిడీ కింద మంజూరు అయిన స్ప్రింక్లర్లను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణమాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిందని, ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగులు చేసిందని, వ్యవసాయ యాంత్రీకరణను రైతాంగానికి మరింత దగ్గర చేయడానికి ప్రయత్నిస్తుందని, ఇంకా ఈ నెలలోనే రైతు భరోసా కింద ఒక్కో ఎకరానికి ఏడాదికి 12వేల రూపాయలు జమ చేయబోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రజా ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులు, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు , తాడూర్ మండల సింగిల్ విండో ఛైర్మన్ రామచంద్రా రెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# గరికపాటి మోహన్ రావు తో సమావేశమైన ఎత్తరి రమేష్.



**తెలంగాణ కేసరి కూకట్ పల్లి జనవరి 20**

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు ను ఆల్విన్ కాలనీ డివిజన్ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు ఎత్తరి రమేష్ ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ నూతన అధ్యక్షుడిగా రమేష్ ఎన్నిక కావడంతో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు గరికపాటి మోహన్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉండి వారి అవసరాలను, సమస్యలను తీర్చేలా భారతీయ జనతా పార్టీ తరపున ఎప్పుడు అండగా ఉండాలని సూచించారు. త్వరలో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసేలా కృషి చేయాలని అదేవిధంగా ఆ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజెఆర్ ఫౌండేషన్



**తెలంగాణ కేసరి వలిగొండ జనవరి-20**

మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన దంతూరి చంద్రయ్య గౌడ్ ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకొని ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మృతిని కుటుంబానికి 5000 ల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులు దంతూరి యాదయ్య, దంతూరి సత్తయ్యలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు,బంధుమిత్రులు, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు టిప్పర్ లు, ఒక జెసిబి సీజ్ ?

తెలంగాణ కేసరి, ఆర్మూర్, జనవరి 20: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, ఒక జెసిబిని రెవెన్యూ, పోలీసులు కలిసి పట్టుకొని సీజ్ చేశారు. అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లు, జెసిబిని ఆర్మూర్ బస్టాండ్ కు తరలించారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే సమాధానం చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

పట్టుకున్న టిప్పర్లు, జెసిబిలపై కేసులు చేయవద్దని మొరం వ్యాపారులు ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.

# పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**తెలంగాణ కేసరి వలిగొండ జనవరి-20**

మండల పరిధిలోని నేమిలికాల్వ గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 69 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది.ఈ శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.63 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది అని ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశామని తెలిపారు.అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం,దూడలకు నట్టల నివారణ మందులు వేయడం చేశారు.రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించి విటమిన్ ఇంజక్షన్లు వేశారు,పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంధ్య,గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్, జె వి వో రేఖ,మల్లేశం,గోపాల మిత్రులు మల్లేశం,ఉపేందర్,శ్రీశైలం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు

**తెలంగాణ కేసరి ఆత్మకూరు యం జనవరి 20 యాదాద్రి**

ఆత్మకూరు(ఎం)మండలంలోని పుల్లాయి గూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సంక్రాంతి సందర్భంగా ఆదివారం ముగిశాయి. ఇందులో 70 మ్యాచులు అడగా మొదటి బహుమతి 20016/- ం షిల్డ్ ఫ్రెండ్స్ యూత్ పుల్లయిగూడెం, రెండోవ బహుమతి 10016/- ం షీల్డ్ రహీంఖాన్ పెట్ యూత్, మూడవ బహుమతి 6016ం షీల్డ్ మోత్కూరు (వేంకటేశ్వర కాలని), నాల్గవ బహుమతి 3016ం షీల్డ్ రాయిపల్లి యూత్ గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎసిపి బొట్టు క్రిష్ణయ్య, ఆత్మకూరు(ఎం) ఎస్. ఐ కృష్ణయ్య, గ్రామ పెద్దలు బత్తిని యాదగిరి, కృపాకర్ రెడ్డి,రాములు,శ్రీనివాస్ రెడ్డి, అర్గనైజర్స్ వేణు,మహేష్, పద్మారెడ్డి,శ్రీకాంత్,మహేష్ యువతి,యువకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు